Visit us @ www.sooryasena.com

RNI.No.: TELTEL/2023/85598

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

ఆదివారం SUNDAY || 07.12.2025 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 3 సంచిక (Issue) : 108 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah




# ఎస్ఎల్‌బిసిని మేమే పూర్తిచేస్తాం



**ఉమ్మడి నల్లగొండ డిసెంబర్, 1 (సూర్యసేన ప్రతినిధి):** ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు అవసరమైనన్నీ నిధులు కేటాయించి, తమ పార్టీ హయాంలోనే పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్ప ష్టం చేశారు. నల్లగొండ జిల్లా, దేవరకొండలో ప్రజాపాలన ప్ర జావిజయోత్సవాల సభ శనివారం జరిగింది. ఈ సభకు ము ఖ్యఅతిథిగా హాజరైన సిఎం మాట్లాడుతూ.. ఎన్ఎల్‌బిసి టన్నెల్ కాంగ్రెన్ హయాంలో ముందుకు తీసుకుపోతే పది కిలోమీటర్లు మిగిలిఉంటే బిఆర్ఎస్ పాలనలో ఏమాత్రం పనులు చేయలేదన్నారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో ప్రమాదం జరిగి ఎనిమిది మంది చనిపోతే బిఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందారని, మామ, అల్లుళ్ళ డ్యాన్సులు చేశారని ఎద్దేవా చేశారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. 'కెసిఆర్.. నువ్వు.. నీ కొడుకు.. నీ బిడ్డ.. నీ అల్లుడు తెలంగాణను పీక్క తిన్నారు.

2వ పేజీ లో...

# ప్రాంగణంలో పక్కాగా ఏర్పాట్లు

**హైదరాబాద్, డిసెంబర్, 6 (సూర్యసేన ప్రతినిధి):** అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణ, తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణకు వేదిక కానున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు తగిన విధంగా ఏర్పాట్లు ఉ ండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశించారు. తొలుత హెలీకాప్టర్ ద్వారా ప్రాంగణాన్ని పరిశీలించారు.



## 'బడంగ్‌పేట్' చార్మినార్‌లో విలీనంపై స్థానికుల ఆందోళన



**హైదరాబాద్, డిసెంబర్, 6 (సూర్యసేన ప్రతినిధి):** గ్రేటర్ హైదరాబాద్ విస్తరణలో భాగంగా బడంగ్‌పేట్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్‌లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ స్థానికులు శనివారం మహాధర్నా నిర్వహించారు. 'బడంగ్‌పేట్ బచావో'పేరిట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వహించిన ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి మద్దతు పలికి ధర్నాలో పాల్గొన్నారు. ఎంఐఎం పార్టీ మెప్పుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వ ఇలాంటి నిర?యాలు తీసుకుంటుందని ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి ధ్వజమెత్తారు.మెజారిటీ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని బడంగ్‌పేట్ మున్సిపాలిటీ కార్పొరేషన్‌ను చార్మినార్ జోన్‌లో విలీనం చేయొద్దని, ప్రత్యేక జోన్‌గా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. మహేశ్వరం బిజెపి ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు, కార్పోరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృషా?రెడ్డిలతో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇండిగోకు దెబ్బ మీద దెబ్బ..



**న్యూఢిల్లీ, డిసెంబర్, 6 (సూర్యసేన ప్రతినిధి):** ఇండిగో సంక్షోభం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిపోయింది. 5 రోజుల్లో వేల సంఖ్యలో విమాన సర్వీసులు రద్దయ్యాయి. విమాన సర్వీసుల రద్దు కారణంగా నిత్యం కొన్ని వందల మంది ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓ వైపు సర్వీసులు రద్దయి ఇబ్బందులు పడుతున్న ప్రయాణీలకు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఇండిగోతో పాటు మిగిలిన విమాన సంస్థలు టికెట్ రేట్లను భారీగా పెంచేస్తున్నాయి. డొమస్టిక్ సర్వీసులకు ఇంటర్ నేషనల్ సర్వీసులతో సమానంగా డబ్బులు వసూలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర పౌర విమానయాన శాఖ రంగంలోకి దిగింది.

2వ పేజీ లో...

**సీఈఓ పీటర్ ఎల్బర్స్ తొలగింపు?**

# రయ్.. రయ్

**హైదరాబాద్, డిసెంబర్, 6 (సూర్యసేన ప్రతినిధి):** రయ్ రయ్‌మంటూ గాల్లో దూసుకెళ్లిన డర్ట్ బైక్‌ల మోత.. మెరుపు వేగంతో దూసుకెళ్తూ బైకర్లు చేసిన విన్యాసాలు.. బాలీవుడ్ స్టార్ హీరో సందడి వెరసి ఇండియన్ సూపర్‌క్రాస్ రేసింగ్ (ఐఎసఆర్ఎల్) రెండో రౌండ్ పోటీలు హైదరాబాదీలను ఉర్రూతలూగించాయి. బైకి రేసింగ్ మజాను అందించాయి. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ప్రధాన స్టేడియంలో శనివారం జరిగిన ఈ పోటీలను జెండా ఊపి ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి.. బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌తో కలిసి రేస్‌ను ఆసక్తిగా తిలకించారు. 450 సీసీ, 250 సీసీ ఇంటర్నేషనల్, 250 సీసీ ఆసియా-ఇండియా విభాగాల్లో రేసులు జరిగాయి. ఇందులో బైక్ జంప్స్, రిథమ్ జంప్స్, ట్రిపుల్ జంప్స్, వూప్ సెక్షన్స్, ఫ్రీస్టయిల్ మోటర్‌క్రాస్ కేటగిరీల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను చూసేందుకు 18 వేల మంది హాజర్వగా.. బైకర్ల మోత, అభిమానుల హోరుతో స్టేడియం మార్మోగిపోయింది. పోటీల ప్రారంభానికి ముందు, చివరిలో నిర్వహించిన లేజర్ షో అభిమానులను అలరించింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ క్రీడాశాఖ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనారెడ్డి తదితరుల ఈ పోటీలను వీక్షించారు. కాగా, రెండో రౌండ్ పోటీల్లో టీమ్ గుజరాత్ ట్రయల్ బ్లేజర్స్ విజేతగా నిలిచి, మొత్తంగా 212 పాయింట్లతో లీగ్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఇండీ వీలర్స్ జట్టు 210 పాయింట్లతో ద్వితీయ స్థానంలో, బిగ్‌రాక్ జట్టు 202 పాయింట్లతో తృతీయ స్థానంలో నిలిచాయి. ఆఖరిదైన మూడో రౌండ్ పోటీలు ఈనెల 20, 21 తేదీల్లో కేరళలోని కాలికట్‌లో జరగనున్నాయి.




## రష్యాతో పతంజలి గ్రూప్ ఎంఓయూ




**న్యూఢిల్లీ, డిసెంబర్, 6 (సూర్యసేన ప్రతినిధి):** యోగా గురువు బాబా రాందేవ్ నేతృత్వంలోని పతంజలి గ్రూప్ శనివారం రష్యా ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఇది ఆ దేశంలోకి ప్రవేశించడానికి వీలు కల్పిస్తుంది. ఆరోగ్యం మరియు శ్రేయస్సు, ఆరోగ్య పర్యాటకం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల మార్పిడి మరియు పరిశోధన సంబంధిత కార్యక్రమాలను ప్రోత్సహించడం ఈ అవగాహన ఒప్పందం లక్ష్యం. పతంజలి గ్రూప్ తరఫున రాందేవ్, ఇండో-రష్యా బిజినెస్ కౌన్సిల్ చైర్మన్, రష్యా వాణిజ్య మంత్రి సెర్గీ చెరెమిన్ ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు.

బాబా రాందేవ్ మరియు ఆచార్య బాలకృష్ణ స్థాపించిన పతంజలి గ్రూప్, పతంజలి ఆయుర్వేద, పతంజలి ఫుడ్స్(గతంలో రుచి సోయా)తో కూడిన ఆయుర్వేద మరియు ఎఫ్ఎంసిజి ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన భారతీయ సమ్మేళనం.ఈ కార్యక్రమంలో ప్రసంగించిన రాందేవ్.. రష్యాలో ప్రజలు యోగా, ఆయుర్వేదం, ప్రకృతివైద్యాన్ని ఆదరిస్తున్నారని, చురుకుగా అభ్యసిస్తున్నారని అన్నారు.

## శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు..

# సీఎం చంద్రబాబు ఫైర్

**అమరావతి, డిసెంబర్, 6 (సూర్యసేన ప్రతినిధి):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉ న్నాయని ఫైర్ అయ్యారు. శనివారం అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సీఎం చంద్రబాబు వచ్చారు. ఈ సందరరేగా పార్టీ నేతలతో పలు కీలక అంశాలపై మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చిట్‌చాట్ చేశారు. శ్రీవారి పరకామణి దొంగతనం వ్యవహారంపై జగన్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు మీడియా ప్రతినిధులు. పరకామణి దొంగతనం చిన్న దొంగతనం అంటూ జగన్ వ్యాఖ్యలు అందరినీ విస్తుగొలిపాయని చెప్పుకొచ్చారు. జగన్‌కు దేవుడన్నా లెక్కలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలన్నా లెక్కలేదని... ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని ధ్వజమెత్తారు.



**ఇంతకంటే ఘోరం ఉంటుందా..?**

'జగన్ తన బాబాయి వివేకా హత్యనే సెటిల్ చేసుకుందామని చూశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూశారు.. ఇంతకంటే ఘోరం ఉ ంటుందా? దొంగతనాన్ని కూడా తప్పు కాదని చెప్పే వాళ్లను ఏమనాలి.? సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్‌మెంట్ అంటూ వ్యాఖ్యాలా.? దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి కట్టాడు కదా...తప్పేముందని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉ ంటుంది. అలాంటి నున్నిత అంశాలను కూడా సెటిల్‌చేశామని తేలికగా జగన్ మాట్లాడుతున్నారు. భక్తుల ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్‌మెంట్ ఏంటి? శ్రీవారి హుండీలో చోరీపై జగన్ చేసిన వ్యాఖ్యలపై అన్నివర్గాల ప్రజల్లోనూ తీవ్ర ఆవేదన కనిపిస్తోంది. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ఆ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. రూ.72 వేలు అనేది చిన్న దొంగతనమని చెబుతున్నాడు. దేవుడు హుండీలో చోరీ చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా? కోట్ల మంది భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో జగన్ ఇలాంటి వ్యాఖ్యలు ఘోర పాపం కాదా' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు.


## సమ సమాజ స్థాపనే

# అంబేద్కర్ లక్ష్యం



**కవాడిగూడ/హైదరాబాద్, డిసెంబర్, 6 (సూర్యసేన ప్రతినిధి):** అసమానతలు లేని సమాజం కోసం అంబేద్కర్ నిరంతరం కృషి చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సామాన్యుడికి కూడా ఓటు హక్కు కల్పించి మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశాన్ని కల్పించారని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలో దేశ యువత నడవాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అంబేడ క్రర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం లోయర్ ట్యాంక్ బండ్‌లోని ఆయన విగ్రహానికి భట్టి విక్రమార్క నివాళులర్పించారు. కాగా, ఎస్సీ వర్గీకణ చట్టానికి సవరణలు చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని మాల సంఘాల జేఏసీ, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ నాయకులు భట్టి విక్రమార్కను కోరారు. ఈ సందర్భంగా వారు నినాదాలు చేయడంతో అంబేద్కర్ విగ్రహం వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై ప్రభుత్వంతో చర్చిస్తానని భట్టి హామీ ఇచ్చారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, సినీ నిర్మాత దిల్‌రాజు, పలువురు దళిత సంఘాల నేతలు, సీపీఎం నాయకులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

# పంచాయతీ ఎన్నికల్లో గ్రామ అభివృద్ధికి ఓటు వేయాలి



– తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట రూరల్, డిసెంబర్ 06 (సూర్య సేన) :** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట మండలం బాలెంల, ఆరేగూడం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ శక్తిని మరింత బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మామిడి రేణుక మల్లయ్య ఫుట్బాల్ గుర్తుకు, ఎశమాల నిరంజని ఉంగరం గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రచార చేశారు. గ్రామాభివృద్ధి, పేదల సంక్షేమం, వసతుల మెరుగుదల, యువతకు ఉపాధి అవకాశాలు వంటి ముఖ్య అంశాలపై కాంగ్రెస్ పార్టీ చేపట్టే చర్యలను ప్రజలకు వివరిస్తూ, పార్టీ అభ్యర్థికి తమ మద్దతు తెలపాలని గ్రామ ప్రజలని కోరారు. గ్రామంలోని ప్రతి ఓటు అభివృద్ధికి బలమై, నిరంజన్ విజయం గ్రామానికి కొత్త మార్పులకు నాంది కావాలని పటేల్ రమేష్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రచారంలో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలోహాపాల్గొన్నారు.



# పత్తి కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా





**చింతలపాలెం, డిసెంబర్ 06 (సూర్య సేన) :** చింతలపాలెంలో కూలీల ట్రాక్టర్ బోల్తా %–% 15 మంది గాయాలు, 3 మంది పరిస్థితి ఆందోళనకరం చింతలపాలెం మండలంలో శనివారం తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. పత్తి కూలికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న కూలీల ట్రాక్టర్ పి.ఆర్. సిమెంట్స్ సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది కూలీలు గాయపడగా, 3 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. దుర్ఘటన జరిగిన వెంటనే గ్రామస్థులు అప్రమత్తమై గాయపడిన వారిని ఆటోల ద్వారా హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం గాయాలు తీవ్రంగా ఉన్న ముగ్గురిని సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు సమాచారం. స్థానికులు వెంటనే స్పందించడంతో మరింత పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం..పత్తి కూలికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న కూలీల ట్రాక్టర్ పి.ఆర్. సిమెంట్స్ సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది కూలీలు గాయపడగా, 3 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. దుర్ఘటన జరిగిన వెంటనే గ్రామస్థులు అప్రమత్తమై గాయపడిన వారిని ఆటోల ద్వారా హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం గాయాలు తీవ్రంగా ఉన్న ముగ్గురిని సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు సమాచారం. స్థానికులు వెంటనే స్పందించడంతో మరింత పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తులుహాతెలిపారు.





# నేడు తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య సమావేశం

**– తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు.**

**రంగారెడ్డి, డిసెంబర్ 06 (సూర్య సేన) :** ఈనెల7వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నాగోల్ బండ్లగూడలోనేరాజీవ్ సద్భావన అపార్ట్మెంట్ (కీర్తిశేషులు మంత్రి సునీల్ ) ఇంటి ఆవరణలోనిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుపోచంపల్లి రమణారావు తెలిపారు. శనివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ కార్యక్రమంలో సభ్యులందరూ ఉదయం 10 గంటలకు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్యక్రమ ఎజెండా సమావేశంలో అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు, అధ్యక్ష కార్యదర్శులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పోచంపల్లి రమణారావుహాకోరారు.



# గ్లోబల్ సమ్మిట్ ఘన విజయం సాధించాలి: సిఎం మమతా బెనర్జీ

**హైదరాబాద్: డిసెంబర్ 06 (సూర్య సేన) :** ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు గాను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హ ృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఆహ్వానం అందుకోవడం ఎంతో గౌరవప్రదమైనదని తెలంగాణ సిఎంకు పంపిన ప్రత్యేక లేఖలో పేర్కొన్నారు. అయితే గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్న తేదీల్లో తనకు ముందుగానే నిర?యించిన జిల్లా పర్యటనలు ఉండటం వల్ల, ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివ ృద్ధికి తోడ్పడేలా ఈ గ్లోబల్ సమ్మిట్ సార్థక చర్చలకు వేదికగా నిలవాలని, రాష్ట్ర ఆర్థిక పురోగతికి కీలక నిర?యాలు తీసుకునే అవకాశంగా మారాలని మమతా బెనర్జీ ఆకాంక్షించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమం ఘన విజయం సాధించాలని చెబుతూ



హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మమతా బెనర్జీని తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానించే బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్కకు అప్పగించారు.

# ఎస్ఎల్‌బిసిని మేమే పూర్తిచేస్తాం

**1వ పేజీ తరువాయి**

పదేళ్లలో 8 లక్షల కోట్ల రూపాయలు అప్పుల పాలు చేస్రిందు.. అయినా తెలంగాణపై మీ ఆశ తీరలేదా?' అని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌కు మంచి రోజులు రావు.. బిడ్డ, కొడుకు, అల్లుడు పార్టీని ముంచేరోజులు వస్తాయి అని వ్యాఖ్యానించారు. 'ఆ పార్టీకి కెటిఆర్ గుదిబండలా మారాడు..గులాబీ పార్టీని బొందపెట్టడానికి నీ కొడుకుచాలు.. కెటిఆర్ ఉన్నంతకాలం నీ పని అంతే.. కెసిఆర్.. బిఆర్ఎస్ పనే ఖతం..' అని అన్నారు. పదేళ్ళ తెలంగాణను పట్టిపీడించిన గడీల పాలనను ఓటే ఆయుధంగా మార్చి కుప్పకూల్చి ఇందిరమ్మ రాజ్యం తెచ్చామని అన్నారు. ప్రజాపాలనలో ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ ముందుకు పోతున్నామని చెప్పారు. 'పదేళ్ళు నష్టపోయాం.. పదేళ్ళు కష్టపడ్డాం.. అందరి కష్టంతో అధికారంలోకి వచ్చాం.. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారింది' అని చెప్పారు. దేశంలోనే తెలంగాణను నెంబర్‌వన్‌గా మార్చి తెలంగాణ మోడల్ దేశవ్యాప్తం చేస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి రెండు కళ్ళు అని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదని, కనీసం కార్డులో పేరు మార్చలేదన్నారు. దేశంలో పేదలకు సన్నబియ్యం తెలంగాణలో మాత్రమే ఇస్తున్నామని చెప్పారు.

**బిజెపి పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకుఇవ్వడం లేదో చెప్పాలి?**

బిజెపి పాలిత, ఎంపి, యుపి, రాజస్థాన్, గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వడంలేదో చెప్పాలన్నారు. 'ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చిన చోట మేం ఓట్లు అడుగుతాం.. డబుల్ బెడ్‌రూం ఇళ్ళు ఇచ్చినచోట కేసిఆర్ ఓట్లు అడగాలి' అని అన్నారు. తెలంగాణలో పేదలకు ఇళ్ళు ఇవ్వలేని మాజీ సిఎం కెసిఆర్ రెండు వేల కోట్లతో గడీ కట్టుకున్నారని ఆరోపించారు. 2004 నుండి 2014 వరకు 22 లక్షల ఇళ్ళు రాష్ట్రంలో ఇచ్చామని చెప్పారు. ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. రాష్ట్రమంతా కరెంట్ ఇస్తున్నామని, కెసిఆర్ ఇంట్లో మాత్రమే కరెంట్ లేదని, ఫీజు, స్టార్టర్‌ను ప్రజలు కట్ చేశారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కళ్ళకు కట్టినట్టు చూపించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.

**దేవరకొండ అభివృద్ధికి నిధులు..**

దేవరకొండ అభివృద్ధికి నిధుల వరద పారిందని, నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. దేవరకొండ అభివృద్ధి బాధ్యత మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్‌లకు అప్పగిస్తున్నానని, వారు దేవరకొండకు వచ్చి రివ్యూ పెట్టి చర్చిస్తారని చెప్పారు.

**అభివృద్ధి చేసేటోళ్ళను సర్పంచ్‌లుగా ఎన్నుకోండి**

మంత్రులతో కలిసి ఉండెటోళ్ళు.. ఎంఎల్ఎలతో కలిసి పనిచేసే వాళ్ళను సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చేస్తారనే నమ్మకం ఉన్నోళ్ళకు అవకాశం కల్పించాలని కో రారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఇందిరమ్మ చీరలు ఇం టికే పంపిస్తానని చెప్పారు. చీర కట్టుకోండి.. సర్పంచ్‌కు ఓ టేయండన్నారు. ఈ సభలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, ఎంఎల్‌లు బా లునాయక్, బిఎల్‌ఆర్ తదితరులు హాజరయ్యారు. అంతకుముందు 20 కోట్ల రూపాయలతో దేవరకొండ పట్టణంలో అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన చేశారు. మెప్మా మహిళా సంఘాలకు 11.33 కోట్ల రూపాయల లింకేజీ రుణాలు పంపిణీ చేశారు.

# ఇండిగో సిఇఓపై వేటు?

**1వ పేజీ తరువాయి**

**ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ తొలగింపు?..**

పౌర విమానయాన శాఖ ఇండిగోకు షాకుల మీద షాకులు ఇస్తోంది. ఇండిగో మీద కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమైంది. ఇండిగో సంక్షోభంపై ఉన్నత స్థాయి సమీక్షకు ఆదేశించింది. అన్ని విమానాల రీఫండ్ ప్రక్రియను డిసెంబర్ 7, 2025 ఆదివారం రాత్రి 8:00 గంటలలోపు పూర్తి చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. రీఫండ్ ప్రాసెసింగ్‌లో ఏదైనా ఆలస్యం జరిగితే తక్షణ నియంత్రణ చర్యలు తప్పవని స్పష్టం చేసింది. అంతేకాదు.. టికెట్ రేట్లు పెంచితే ఊరుకునేది లేదని ఇండిగోతో పాటు మిగిలిన విమాన సంస్థలను విమానయాన శాఖ హెచ్చరించింది. ఇండిగో సంక్షోభానికి సీఈఓ వైఫల్యమే కారణమని కేంద్రం భావిస్తోంది. చర్యల్లో భాగంగా కంపెనీ సీఈఓ పీటర్ ఎల్బర్స్‌ను పదవి నుంచి తొలగించాలని విమానయాన శాఖ కోరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కంపెనీ పీటర్ ఎల్బర్స్‌కు ఉద్వాసన పలికేందుకు సిద్ధమైందని సమాచారం. అంతేకాదు.. ఇండిగో కంపెనీపై కేంద్ర ప్రభుత్వం భారీ మొత్తంలో పెనాల్టీలు విధించడానికి కూడా సిద్ధమైనట్లు తెలుస్తోంది.

అన్ని విమానాలకు సంబంధించిన ప్రయాణికులకు రీఫండ్ ప్రక్రియను అదే రోజు రాత్రి 8 గంటలలోపు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. రీఫండ్ ప్రాసెసింగ్‌లో ఏదైనా ఆలస్యం జరిగితే తక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేసింది. టికెట్ రద్దు ఫీజును కూడా ఇండిగో వసూలు చేస్తోందని పలువురు ప్రయాణికుల నుంచి సోషల్ మీడియాలో ఫిర్యాదులు, విమర్శలు రావడంతో ఇండిగో వెనక్కి తగ్గింది. పూర్తిగా రీఫండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. అదే సయంలో లగేజీలను కూడా 48 గంటల్లో ప్రయాణికులకు అప్పగించాలని ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు తాజా పరిస్థితిపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. దీనిపై ఇండిగో తప్పనిసరిగా సమాధానం చెప్పాల్సిందేనన్నారు. విచారణకు ఒక కమిటీని నియమించామని, కమిటీ సమర్పించే నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయన్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని, రైల్వేశాఖను కూడా అప్రమత్తం చేశామని, ఆ దిశగా కూడా చర్యలు మొదలయ్యాయని తెలిపారు. ఇదిలావుండగా శనివారంనాడు దేశవ్యాప్తంగా 800 విమానసర్వీసులు రద్దు చేసినట్లు ఇండిగో తెలిపింది. శుక్రవారంనాటితో పోల్చితే తక్కువ అని వివరించింది. విమాన సర్వీసుల క్రమబద్ధీకరణ క్రమంగా పుంజుకుంటోందని ఒక ప్రకటనలో తెలిపింది.

**ఎన్ని కిలో మీటర్లకు ఎంత ధర అంటే..?**

అంతేకాదు టికెట్ రేట్లు పెంచితే ఊరుకునేది లేదని ఇండిగోతో పాటు మిగిలిన విమాన సంస్థలను విమానయాన శాఖ హెచ్చరించింది. ఇండిగో సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని మిగతా విమానయాన సంస్థలు భారీగా టికెట్ ధరలు పెంచేశాయి. దీంతో హుటాహుటిన రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం వాటిపై నియంత్రణ విధించింది. ప్రయాణికులపై భారాన్ని వేపితే సహించేది లేదని స్పష్టం చేసింది. కి.మీటర్ల వారిగా చార్జీలను ఖరారు చేసింది. ఎకానమీ క్లాస్‌లో 500 కి.మీ వరకు రూ.7,500, 5000 నుంచి 1000 కి.మీటర్ల వరకు రూ.12, 000, 1000నుంచి1500 కి.మీ వరకు రూ.15,000, ఆపైన కి.మీటర్లకు రూ.18,000 ఖరారు చేసింది. ఆర్‌సిఎస్‌ఉడాన్ విమానాలు, బిజినెస్ క్లాస్‌లకు తాజా నియంత్రణలు వర్తించవని స్పష్టం చేసింది.

**సుప్రీంకోర్టులో పిల్..**

ఇండిగో సంక్షోభం, ప్రయాణికుల పడుతున్న కష్టాలపై పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విమానల రద్దీ, తదితర ఇబ్బందులపై పిల్ దాఖలైంది. దాన్ని విచారించిన సుప్రీంకోర్టు తాజా పరిస్థితిపై నివేదికను సమర్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# ఇండిగో సంక్షోభం.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్న కేంద్ర మంత్రి

**న్యూఢిల్లీడిసెంబర్ 06 (సూర్య సేన) :** ఇండిగో సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఈ మేరకు ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. 'ఇండిగో సంక్షోభంతో ప్రయాణీకులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణీకులందరికీ రేపటిలోగా డబ్బులు రీఫండ్ చేయాలని ఆదేశించాం. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపడుతున్నాము. డీజీసీఏ తరపున ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం. దీని కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకుంటాను' అని ఆయన అన్నారు. విమాన ప్రయాణీకులకు కేంద్ర పౌర విమానయాన శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. ఇండిగో సంక్షోభం కారణంగా పెరిగిన విమాన టికెట్ ధరలపై కీలక నిర?యం తీసుకుంది. విమాన టికెట్ ధరలు గరిష్టంగా 18 వేల రూపాయలు మించవద్దని విమాన సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. విమానయాన శాఖ టికెట్ ధరలను నాలుగు కేటగిరీలుగా విభజించింది. 0 నుంచి 500 కిలోమీటర్ల వరకు టికెట్ ధరలను 7500 రూపాయలుగా నిర?యించింది. 500 నుంచి 1,000 కిలోమీటర్ల వరకు 12 వేల రూపాయలు.. 1000 నుంచి 1500 కిలోమీటర్ల వరకు 15 వేల రూపాయలు.. 1,500 కిలోమీటర్లు దాటితే టికెట్ ధర18 వేల రూపాయలు మించవద్దని స్పష్టం చేసింది. అన్ని ఎయిర్‌లైన్స్‌కు ఈ



మేరకు ఆదేశాలు జారీ చేసింది. చార్జీల పరిమితులు బిజినెస్ క్లాస్, ఆర్‌సీఎస్, ఉడాన్ విమానాలకు వర్తించవని కూడా కేంద్ర తెలిపింది. అయితే, ఎయిర్‌లైన్స్ సంస్థలు కేంద్ర పౌర విమానయాన శాఖ ఆదేశాలను పట్టించుకోవటం లేదు. పలు ఎయిర్ లైన్స్ సంస్థలు ఢిల్లీ నుంచి హైదరాబాద్ టికెట్ ధరను 62 వేల రూపాయలు పెట్టాయి.

# భారత్‌కు 40 వేల ఇజ్రాయెల్ లైట్‌మెషిన్ గన్స్

**జెరూసలెండిసెంబర్ 06 (సూర్య సేన) :** వచ్చే ఏడాది ఆరంభంలో దాదాపు 40 వేల లైట్‌మెషిన్‌గన్స్‌ను భారత్‌కు సరఫరా చేయనున్నట్టు ఇజ్రాయెల్‌కు చెందిన రక్షణ పరికరాల సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ వెల్లడించింది. వీటితోపాటు దాదాపు 1.70 లక్షల కార్బైన్‌లకు సంబంధించిన ఒప్పందం ఖరారు చివరిదశలో ఉందని తెలిపింది. పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్‌గన్స్ సహా ఇతర రక్షణ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేందుకు భారత హోంశాఖ లోని వివిధ ఏజెన్సీలతో సంప్రదింపులు చేస్తున్నట్టు పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐడబ్లు సీఈవో షుకి స్కాట్జ్ పేర్కొన్నారు. కార్బైన్స్‌కు సంబంధించి 60 శాతం ఆయుధాలను భారత్‌ఫోర్జ్ నుంచి మిగతా నలభై శాతం (1.70 లక్షల ఆయుధాలు) అదానీ గ్రూపు అనుబంధ సంస్థ పీఎల్‌ఆర్ సిస్టమ్స్ సరఫరా చేయనుంది. ఇక ప్రపంచంలోనే తొలి కంప్యూటరైజ్డ్ రైఫిల్ సిస్టమ్ అర్బెల్ టెక్నాలజీని భారత్‌కు అందించేందుకు సంబంధిత ఏజెన్సీలతో చర్చలు జరుపుతున్నామని షుకి స్కాట్జ్ పేర్కొన్నారు. యుద్ధ భూమిలో సైనికులు అత్యంత కచ్చితత్వంతో , చురుగ్గా వ్యవహరించేందుకు ఇదెంతో ఉపకరిస్తుందన్నారు. ఒప్పందం పూర్తి కాగానే ఇజ్రాయెల్‌తోపాటు భారత్ లోనూ వీటి తయారీ చేపడతామన్నారు.

సూర్యసేన

ఆదివారం, డిసెంబర్ 7, 2025

## దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి డాక్టర్ అంబేద్కర్



**- ఓటు హక్కును కల్పించిన మహనీయుడు అంబేద్కర్, జిల్లా కేంద్రంలో ఘనంగా 69వ వర్ధంతి వేడుకలు**

**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్**

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 06 (సూర్య సేన) : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత జాతి ముద్దుబిడ్డ అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల లేసి నివాళు లర్పించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, దళిత జాతి ముద్దు బిడ్డగా, సమాజంలో అణచివేయబడిన వర్గాల కోసం పోరాడారు అని అన్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కులు సాధించిపెట్టడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాతగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, సంఘ సంస్కర్తగా, విద్యావేత్తగా దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి, వారి ఆరాధ్య దైవంగా నిలిచారు అని అన్నారు.

అంటరానితనాన్ని దూరం చేసిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. ఏ ఒక్కరి కోసం కాకుండా దేశంలోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా కృషి చేసిన అంబేద్కర్ జీవిత చరిత్ర నేటి తరానికి ఎంతో మార్గదర్శకంగా ఉంటుందన్నారు. ఆయన చూపిన బాటలో నడిచి ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే గౌరవం అన్నారు. ఓటు హక్కును కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ లతోపాటు బీసీ రిజర్వేషన్ కూడా వచ్చేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, భైరబోయిన శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, రాష్ట్ర మైనార్టీ నాయకులు సాజిదు, రిటైర్డ్ ఎస్సై అబ్దుల్లా, శ్రీకాంత్ తదితరులుహాపాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి

గరిడేపల్లి ప్రతినిధి, డిసెంబర్ 06 (సూర్య సేన) : గరిడేపల్లి మండల కేంద్రంలో కలమలచెరువు రోడ్డులో గల అంబేద్కర్( భీమ్ )చౌరస్తాలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని జై భీమ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నటువంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు త్రిపురం అంజన్ రెడ్డి, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, షెడ్యూల్ కులాల మండల అధ్యక్షులు పిట్ట బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాతంగి సంజీవ, కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షులు పిట్ట సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పాక్స్ చైర్మన్ బండ నర్సిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజ్ మహమ్మద్ మొదలైన పాల్గొని మాట్లాడారు.

అంబేద్కర్ రాజ్యాంగ%శీ% అందించడం దాని ఫలితంగానే ఇప్పుడు మనము ముందునటువంటి రాజకీయ పదవులైన, ఉద్యోగ అవకాశాలైన, కులాలకు,మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సమాన అవకాశాలు కలిగి ఉన్నారని, రాజ్యాంగం ఉన్నంతకాలం అంబేద్కర్ ఆశయాలు పదిలంగా ఉంటాయని చెప్పడం జరిగింది. ఇటి కార్యక్రమంలో జై భీమ్ షెడ్యూల్ కాస్ట్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు



కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేకపోతుల చంద్రయ్య వెంకటమ్మ గౌడ్, పెండెం ధనయ శోభారాణి గౌడ్, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, గుండు సైదులు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు దూరే వినోద్, మేకపోతుల అఖిల్, కానుగు సోమయ్య,జై భీమ్ షెడ్యూల్ క్యాస్ట్ కమిటీ సభ్యులు నకరికంటి రవి, బచ్చులకూరి నాగార్జున, ఆలంపల్లి శేఖర్, పిట్ట వీరబాబు,మచ్చ సురేష్, మాతంగి దావీదు, మచ్చ గురేష్, కొత్తపల్లి వెంకటయ్య, మచ్చ వేణు, పెండెం వినోద్, గంధం పాపయ్య, కానుగు అనిల్, ఉడుముల నవీన్, చామకూరి హరీష్ ముదిరాజ్,రెబ్బ శివ, పిట్ట శ్రీను, మాచర్ల బొందయ్య, పిట్ట అఖిల్, రాజేష్, మేకపోతుల శ్రీను, నరేష్, మొదలైన పాల్గొని ఘనమైన నివాళులర్పించడంహాజరిగింది.

## భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ౬౯వ వర్ధంతి సందర్భంగా ఎంఆర్పిఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు



సూర్యాపేట టౌన్, డిసెంబర్ 06 (సూర్య సేన) : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ప్రపంచ మేధావి బహుముఖ పద్మశాలి భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు యాతాకుల రాజన్న మాదిగ సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ మాట్లాడుతూ దేశంలో స్వేచ్ఛ స్వాతంత్రం ప్రాథమిక హక్కులు జీవించే హక్కు మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం ద్వారానే అని పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు నడుస్తున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం జరుగుతున్నాయని గత నెల దళిత యువకుడు కర్ల రాజేశ్ తప్పుడు కేసుతో పోలీసులు హత్య చేశారని నిందితులైన పోలీసు పైన ఎలాంటి చర్య తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ,బోడ శ్రీరాములు మాదిగ, వల్లపట్ల దయానంద్ ,అమరారపు పద్మభూషణం మాదిగ, చింత జాన్ విల్సన్ మాదిగ, ములకలపల్లి మల్లేష్ మాదిగ, డాక్టర్ బట్టు గోపి, దున్న శ్యామ్, చెర్లపల్లి సతీష్ కిరణ్,మొండికత్తి మనోజ్ గోపి మాదిగ

మరియు మాలమహానాడు నాయకులు తల్లమల్ల హస్సేన్, బొల్లెద్దు వినయ్,గాలి వికాస్, తదితరులుహాపాల్గొన్నారు.

## పెర్ల్ ఇన్ఫినిటీ స్కూల్ క్రీడా వార్షికోత్సవం సందడి - ప్రతిభ మెరిపించిన చిన్నారులు, అతిథుల అభినందనలు



హుజూర్నగర్ ప్రతినిధి, డిసెంబర్ 06 (సూర్య సేన): పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో గత పది రోజులుగా నిర్వహించిన క్రీడా వార్షికోత్సవం శనివారం ఘనంగా ముగిసింది. వివిధ క్రీడాపోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనేక మంది విద్యార్థులు పోటీలలో విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సీఈవో చంద్రశేఖర్ డీపీ, స్పెషల్ ఆఫీసర్ డీసీ ప్రకాష్, ప్రిన్సిపల్ మురుగన్ పిల్లాయ్ హాజరై విద్యార్థులను అభినందించారు. క్రీడలు చదువుతో పాటు శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తన్నీరు మల్లికార్జున్ పాల్గొన్నారు. ముఖ్య అతిథి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే ఆది శక్తి, విద్యార్థులు పట్టుదలతో క్రీడల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. తన్నీరు మల్లికార్జున్ విద్యతో పాటు క్రీడల్లోనూ సమానంగా రాణించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విజేతలకు అతిథులు మరియు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల సమక్షంలో కార్యక్రమం విజయవంతంగాహాముగిసింది.



## తిలక్‌నగర్‌లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు - భారీగా హాజరైన ప్రజలు

హుజూర్నగర్ ప్రతినిధి, డిసెంబర్ 06 (సూర్య సేన): హుజూర్నగర్ తిలక్‌నగర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని అంబేద్కర్ అసోసియేషన్ సాధన కమిటీ ఘనంగా నిర్వహించింది. కమిటీ అధ్యక్షుడు కోలపూడి యోహాన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మౌనం పాటిస్తూ నివాళులు అర్పించారు. అంబేద్కర్ సమానత్వం, హక్కులు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని యోహాన్ ఉద్ఘాటించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు కోలపూడి దయాకర్, పాస్టర్ సర్జన్, అంగన్వాడి టీచర్ రేణుకతో పాటు తిలక్‌నగర్ పెద్దలు, కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు ఇలా 100 మందికి పైగా పాల్గొని బాబాసాహెబ్‌కు ఘనంగా జోహార్లుహాఅర్పించారు.



## శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డ్ సేవలు వెలకట్టలేనివి...

**- ఘనంగా హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవం, పరేడ్**

**- పూర్తిస్థాయి శిక్షణ పొందిన పోలీసు సిబ్బందితో దీటుగా హోంగార్డ్స్ విధులు నిర్వర్తిస్తున్నారు.**

**- చదువులో ఉత్తమ ప్రతిభ చూపే హోంగార్డ్ ఆఫీసర్స్ పిల్లలకు నగదు ప్రోత్సాహం అందిస్తాం.**



సూర్యాపేట క్రైమ్, డిసెంబర్ 06 (సూర్య సేన) : హోంగార్డు ఆఫీసర్స్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ శుభాకాంక్షలు తెలిపి సంక్షేమం కోసం కృషి చేస్తామని వెల్లడించారు. శనివారం 63వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు హోంగార్డ్ ఆఫీసర్స్ పరేడ్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నర్సింహ ఐపిఎస్ ముఖ్యఅతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించి హోంగార్డ్ ఆఫీసర్స్ నిర్వహించిన పరేడ్ న తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హోంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎంత పని ఒత్తిడి ఉన్నప్పటికీ హోంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమంలో భాగంగా హోంగార్డు ఆఫీసర్స్ గుర్తింపులో భాగంగా ఈ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా క్రీడా పోటీలు, రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగినదన్నారు. పూర్తిస్థాయిలో శిక్షణ పొందిన పోలీసు సిబ్బందితో సమానంగా కొన్ని సందర్భాలలో పోలీస్ సిబ్బంది కంటే ఎక్కువగా హోంగార్డు ఆఫీసర్స్ విధులు నిర్వర్తిస్తున్నారని, సాంకేతిక విధులు, సిసిటిఎన్ఎస్ విధులు, రైటర్స్ గా విధులు నిర్వర్తించడంలో హోంగార్డ్ ఆఫీసర్స్ ముందున్నారని, వైపరీత్యాల సమయంలోను, వరదల సమయంలోనూ కష్టపడి పని చేస్తున్నారు, ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణలో నిరంతరం పని చేస్తున్నారని ఎస్పీ అభినందించారు. క్రమశిక్షణతో ఉంటూ ప్రజలకు ఉత్తమమైన పరదర్శకమైన సేవలు వేగంగా అందిస్తూ పోలీస్ శాఖకు తెలంగాణ రాష్ట్ర పోలీసులు, హోంగార్డు శాఖకు మంచి పేరు తేవాలని కోరారు. హోంగార్డ్ ఆఫీసర్ సంక్షేమం కోసం జిల్లా పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని దీనిలో భాగంగానే విధుల నిర్వహణలో ఎండ, వాన, చలి నుండి రక్షణగా రైన్ కోట్స్, ఉలెన్ జెర్కిన్స్, కంటి అద్దాలు అందిస్తున్నాం అన్నారు. అలాగే పిల్లల చదువుల నిమిత్తం ఆరోగ్య ఖర్చుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి హోంగార్డ్ సంక్షేమ నిధి నుండి ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, చదువులో ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు నగదు పారితోషికం అందిస్తామని తెలిపారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ చూపిన వారికి మొదటి బహుమతిగా 18000 వేల రూపాయలు, రెండో బహుమతిగా 15000, మూడవ బహుమతిగా 12000 రూపాయలు ప్రోత్సాహకం, పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపుతున్న వారికి మొదటి బహుమతిగా 15000 రెండో బహుమతిగా 10000 మూడో బహుమతిగా 8000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విధులలో ఉత్తమ ప్రతిభ చూపిన హోంగార్డ్ ఆఫీసర్స్ కు ప్రశంసా పత్రాల అందించి అభినందించారు. హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవం గుర్తుగా హోంగార్డ్ ఆఫీసర్స్ తో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్మడ్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, హోంగార్డు ఇన్చార్జి ఆర్ఎస్ఐ అశోక్, ఇతర ఆర్ఎస్ఐలు సురేష్, సాయిరాం, రాజశేఖర్, ఏఆర్ఎస్ఐ వెంకన్న, పర్యటన నిర్వహించిన హోంగార్డ్ సిబ్బందిహాపాల్గొన్నారు.




## ఐఎన్‌టీఎస్‌వోలో శ్రీ చైతన్య విద్యార్థుల ఘన విజయం




హుజూర్నగర్ ప్రతినిధి, డిసెంబర్ 06 (సూర్య సేన) : జాతీయ స్థాయి ప్రతిభా పరీక్ష అయిన ఐఎన్‌టీఎస్‌వో ( ఐ ఎన్ టి ఎస్ ఓ %–% ఇంటర్నేషనల్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్)లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి ఘన విజయాన్ని సాధించారని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు తెలిపారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో సత్తా చాటారు. గణితం, సైన్స్, రీజనింగ్, ఇంగ్లిష్ విభాగాల్లో నిర్వహించిన ఈ ఒలింపియాడ్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మా విద్యార్థులు మెరిసారు. కఠినమైన సిద్ధం, నిష్ఠతో కూడిన అధ్యయనం, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గనిర్దేశంతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. "విద్యార్థుల సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం. అలాంటి లక్ష్యంతోనే ఒలింపియాడ్ స్థాయి పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థుల కృషికి ఇది తార్కాణం" అని పేర్కొన్నారు. విజయం సాధించిన విద్యార్థులను శనివారం అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాలకొండయ్య, ప్రియాంక, సాయి దుర్గ, తేజస్వి, కవిత, గురవయ్య, హనుమ, సైదయ్య, సతీష్, సబీనా, సాజిదా, విజయకుమార్‌హాపాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిద్దాం..... రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శం

**- మాజీ ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి..**

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 06 (సూర్య సేన) : భారత దేశ రాజ్యాంగ నిర్మాణం కోసం కృషి చేసిన డా.బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చే దిశగా పయనించాలని మాజీ ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ ఎస్సి సెల్ ఆధ్వర్యంలో డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని ఖమ్మం రోడ్డు సమీపంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చిన్న కుటుంబంలో పుట్టిన స్వశక్తిగా ఎదిగి ప్రపంచ నాయకునిగా ఏదిగారు. బావితరాలకు మార్గదర్శిగా నిలిచారు. భారతదేశానికి రాజ్యాంగానికి అందించిన మహోన్నత వ్యక్తి, అత్యంత మేధా సంపత్తి కలిగిన గొప్ప దార్శనికుడు డా.అంబేద్కర్ అని అన్నారు. వారి జీవితం మొత్తం దేశానికి, అణగారిన పేద బడుగు బలహీన వర్గాల కోసం త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు. రాజ్యాంగ పితామహుడు, ప్రపంచ మేధావి అంబేద్కర్ బాటలో ప్రజలు పయనించాలని అన్నారు. కుల, మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా జీవించాలని సూచించారు. కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపి అక్షరాన్ని



ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. సమాజంలోని నిమ్నజాతి వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసే దిశగా వైపు అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసినట్లు వివరించారు. అంబేద్కర్ కృషి వల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మ గౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు పిడమర్తి నాగరాజు(డి ఆర్), వల్దాస్ శ్రీను(రెబల్),బొజ్జ సంజయ్, పిడమర్తి ఉపేందర్,చింత మల్ల రమేష్,కుమ్మరికుంట్ల వేణు,నాగుల వాసు,రుద్రంగి రవి,చింత వెంకన్న, పందిరి మల్లేష్, సాజిత్, గౌస్ తదితరులుహాపాల్గొన్నారు.

## ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**- సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్**

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 06 (సూర్య సేన) : మొదటి విడతలో ఎన్నికలు జరగనున్న సూర్యాపేట రూరల్ పరిధి గ్రామాలలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్ ఎన్నికల అధికారులతో కలిసి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాలను సందర్శించడం జరిగింది. గ్రామాల్లో ప్రశాంత వాతావరణము ఎన్నికలు జరిగి గ్రామాల ప్రశాంత గ్రామాలుగా పోలీస్ రికార్డ్స్ లో ఉండాలని సిఐ తెలిపారు. ఓటర్లు ముందస్తుగా వారి యొక్క పేర్లు తాజా ఓటర్ జాబితాలో ఉన్నాయో లేవో తనిఖీ చేసుకోవాలని ఎన్నికల రోజున పోలింగ్ బూత్ వద్ద క్యూలైన్లో నిలబడి వారి యొక్క ఓటును సక్రమ పద్ధతిలో సద్వినియోగం చేసుకోవాలని సిఐ తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు నిబంధనలు మేరకు ప్రచారం నిర్వహించుకోవాలని అన్నారు. ప్రచార సమయంలో అభ్యర్థులు




ఒకరికొకరు విమర్శలు చేసుకోవద్దని అంతా ఒక ఊరి గ్రామం వారమే అని గుర్తుంచుకోవాలన్నారు.

## సంపాదకీయం

ఆదివారం, డిసెంబర్ 7, 2025

# రూపాయి ఎందుకు క్షీణిస్తోంది?

డాలర్ పడిపోతున్న తరుణంలో ఆ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా పడిపోవడం అంటే ఆర్థిక దారుణమేనా? డాలర్ బలంగా ఉండి అన్ని దేశాల కరెన్సీలు పడిపోతున్నాయి, ఆ క్రమంలో మన రూపాయి కూడా పడిపోతోందని అనుకున్నా ఒక అర్థం ఉంది.కానీ డాలర్ పతనం అవుతున్నా, మన రూపాయి విలువ పెరగక పోవడాన్ని ఏ విధంగా చూడాలి? అన్నదే చర్చగా ఉంది. అసలు ఈ విలువ పతనానికి కారణాలు విశ్లేషించడానికి ఆర్థిక నిపుణులకు ధైర్యం చాలడం లేదు. యూపీఏ హయాంలో మన్మోహన్ వంటి ఆర్థిక నిపుణుడు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో.. రూపాయి విలువ పతనాన్ని అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంకును రంగంలోకి దింపి విదేశీ కరెన్సీ విక్రయాలు చేసి రూపాయిని కాస్త బలం పుంజుకునేలా చేశారు. కనీసం పడిపోకుండా ఆపే ప్రయత్నం చేశారు. కానీ ప్రస్తుతం అలాంటి విధానాలను పట్టించుకోవడం లేదు. రూపాయి పతనం ఎంతో మంది జీవితాలపై వ్యాపారాలపై ప్రభావం చూపిస్తోంది. పాలకుల వద్ద దీనికి పరిష్కారం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ స్థైర్యాన్ని కొలిచే కీలక సూచీలో ఒకటి కరెన్సీ విలువ. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్ల ఒత్తిడికి, దేశీయ విధాన పరమైన వైఫల్యాలకు, రాజకీయ–ఆర్థిక అనిశ్చితులకు రూపాయి బలి అవుతుండటం స్పష్టంగా కనిపిస్తోంది. మొన్న రూపాయి విలువ భారీగా పతనం అయింది. డాలర్‌తో పోలిస్తే 90 రూపాయలు క్షీణించి ఆల్ టైం రికార్డ్‌గా నమోదైంది. ఇది మరింతగా పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు. అయినా మన పాలకులు రూపాయి ఎందుకు పడిపోయిందో గుర్తించి కట్టడి చేయాలని ఎందుకు అనుకోరు? విదేశీ మదుపుదారులు స్టాక్, రుణ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుం టున్నారు. వాటిని ఇతర చోట్లకు తరలిస్తున్నారు. వారంతా డాలర్ల రూపంలోనే లావాదేవీలు చేస్తారు కాబట్టి డాలర్లకు డిమాండ్ పెరిగి రూపాయి విలువ తగ్గుతోంది. ట్రంప్ బెది రింపులు, వాణిజ్య పోరు వంటి అనేక సమస్యలు కూడా పలు దేశాల కరెన్సీల విలువ పతనానికి కారణం అవు తున్నాయి. మనపైనా అదే ప్రభావం చూపిస్తోంది. రూపాయి పతనాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌బీఐ చెబుతున్నప్పటికీ అవన్నీ ఉత్తుత్తి ప్రయత్నాలే.. గతంలో రూపాయి పతనం అయిన ప్రతీసారి రిజర్వ్ బ్యాంక్ రంగంలోకి దిగి ఫారిన్ ఎక్సేంజ్‌ని మార్కెట్‌లో రిలీజ్ చేసి రూపాయి విలువ పతనం కాకుండా కాపాడేది. ఈ ఏడాది ఆగస్టు నాటికి ఆర్‌బీఐ మార్కెట్‌లో ఫారిన్ ఎక్సేంజ్‌గా విడుదల చేసే మొత్తం 11 బిలియన్ డాలర్లకు పడి పోయింది. ఆర్బీఐ విధానాన్ని పరోక్షంగా ప్రభుత్వ విధానంగా చెప్పుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఆర్బీఐ దగ్గర 684 బిలియన్ డాలర్ల ఫారిన్ ఎక్సెంజ్‌లు ఉన్నాయి. అయినా ఆర్‌బీఐ ఇప్పుడు జోక్యం చేసుకోవడం లేదు. ఈ రూపాయి విలువ పతనంలో ఆర్‌బీఐ చర్యలు తీసుకోలేక చేతులు ఎత్తేసింది. ఈ ఏడాది అక్టోబర్ 27తో పోలిస్తే ఇండియన్ రూపీ 3.5 శాతం పడిపోయింది. రూపాయి పతనం చెందుతున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం రివర్స్‌లో ఆలోచిస్తుంది. నిర్మలా సీతా రామన్ రూపాయి బలహీనపడడం కాదు, డాలరే బలహీన పడుతుందని ప్రకటించారు. పైగా మన దేశ ఎకానమీ ఫండమెంటల్స్ బలంగా బాగానే ఉన్నాయి. గ్లోబల్ పరిస్థితుల వలన రూపాయి పడిపోతున్నదని వాదిస్తున్నారు. అదే నిజమైతే గ్లోబల్ గానే డాలర్ పరిస్థితి బాగా లేదు. డాలర్ కూడా పతనం చెందుతుంది. మరి ఇలాంటి సందర్భంలో మన రూపాయి విలువ ఎందుకు పడిపోతుందో చెప్పకుండా దాట వేస్తున్నారు. డాలర్‌తో పోల్చినప్పుడు ఇతర దేశాల కరెన్సీ పెరుగుతుంటే, డాలర్ తగ్గుతుంటే ఇండియా రూపాయి మాత్రం ఎందుకు తగ్గుతోంది? దీనిని ప్రభుత్వం ఎందుకు ప్రస్తావించడం లేదు. ఎగుమతులు చేస్తే డాలర్లు వస్తాయి. దిగుమతుల వల్ల డాలర్లు రావు, డాలర్స్ సంపాదిస్తున్న దానికి ఖర్చు పెడుతున్న దానికి ఇన్ బ్యాలెన్స్ వల్లన డిమాండ్ సప్లై మిస్ మ్యాచ్ అయ్యి రూపాయి పతనం చెందుతుంది. ఈ అసమతుల్యత వల్ల కూడా రూపాయి పతనం అవుతోంది. డాలర్ విలువ పెరుగుతున్న ప్రతిసారీ, భారత్ చెల్లించాల్సిన ఇంధన బిల్లులు అమాంతం పెరుగుతాయి. దాని ప్రభావం పెట్రోల్, డీజిల్ ధరల రూపంలో ప్రజల జేబులకు నేరుగా తాకుతుంది. ట్రాన్స్‌పోర్టు ఖర్చు పెరగడం వల్ల ద్రవ్యోల్బణం మరింత ముదురుతుంది. కూరగాయల నుంచి నిర్మాణ సామగ్రి వరకు అన్ని రంగాల ధరలు పైకెక్కుతాయి. రూపాయి పతనం ఒక సంఖ్య మార్పు కాదు. దేశ ప్రజల మీద అదనపు భారం పడుతుంది. రూపాయి పతనం ఎంతో మంది జీవితాలపై వ్యాపా రాలపై ప్రభావం చూపిస్తోంది. సామాన్యులకు జేబు గుల్ల అవుతుంది. దిగుమతుల మీద ఆధారపడిన వస్తువుల ఉత్పత్తి ఖర్చులు పెరుగుతాయి. దానివల్ల వాటి రేట్లు పెంచాల్సి వస్తుంది. రూపాయి పతనం వలన ద్రవ్యోల్బణం, దాంతో ధరల పెరుగుదలకు దారితీస్తుంది కొనుగోలు శక్తి తగ్గుతుంది. బలహీనమైన రూపాయి కారణంగా దిగు మతులు మరింత ఖరీదుగా మారుతున్నాయి. ఆ స్థాయిలో ఎగుమతులు లేకపోవడంతో లోటు భారీగా పెరుగుతోంది.

సూర్యసేన
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9951241048

# కళ్లను ప్రేమిద్దాం




"సర్వేంద్రియానాం నయనం ప్రధానం' అన్నారు. కళ్లు మన ముఖానికి ఆభరణాలు. కళ్ల అందాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని వర్ణించని కవులు వుండరంటే అతిశయోక్తి కాదేమో. 'మెరిసే తారలదే రూపం / విరిసే పువ్వులదే రూపం/ అది నా కంటికి శూన్యం/ మనసున కొలువై/ మమతల నెలవై వెలసిన దేవిది ఏ రూపం/ అది నా కంటికి శూన్యం' అంటారు 'సిరివెన్నెల'. ప్రకృతి, పువ్వులు, తారలు, ప్రేయసీ%ౌ% ఇవేకాదు.. మనిషికి నచ్చేవి, మనసు మెచ్చేవి కంటి నిండా దర్శించి, మది నిండా నింపుకోవాలంటే, వాటిని చూడగలిగే దృష్టి వుండాలి. ఆ కళ్లు ఆరోగ్యంగా వుండాలి. కళ్లు ఎంత ఆరోగ్యంగా వుంటే, ఆ మనిషి అంతే ఆరోగ్యంగా వుంటారు. అందుకే వాటిని కాపాడుకోవడం మన విధి. చాలా మంది కళ్ల విషయంలో అజాగ్రత్తగా వుంటారు. కళ్లు తెరిచిన దగ్గర నుంచి తిరిగి మూసేవరకు మనకు నిత్యం కళ్లతోనే పని. మనకు గుండె ఎంత ముఖ్యమో. కళ్లు కూడా అంతే ముఖ్యమని గుర్తుంచుకోవాలి' అంటారు ఆప్తమాలజిస్ట్ సారా మాలింగ్. మనం బాగా పరిగెత్తినప్పుడు గుండె కొట్టుకునే వేగం కూడా పెరుగుతుంది. ఆ సమయంలో పరుగు ఆపి, కాస్త విరామం తీసుకుంటాం. కానీ, కళ్ల దగ్గరకొచ్చేసరికి ఇలాంటి సడలింపులేమీ వుండవు. ఎలాంటి విరామం లేకుండా పనిచేస్తూనే వుంటాయి. ప్రస్తుతం కళ్లపై మరింత భారం, ఒత్తిడి పెరిగింది. చదువుకునే పిల్లలు ప్రింట్ మాధ్యమాల నుంచి దృశ్య (స్క్రీన్) మాధ్యమాల వైపు మారిపోతున్నారు. ఈ ప్రభావం దృష్టి లోపానికి దారి తీస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 220 కోట్ల మంది ప్రజలు ఏదో ఒక రకమైన దృష్టి లోపంతో బాధపడుతున్నారని, 2040 వాటికి మన పిల్లల్లో 50 శాతం పైగా కళ్లద్దాలు ధరించాల్సిన పరిస్థితి ఎదురవుతుందని ఒక అంచనా. ఆధునిక జీవనశైలి మనిషి చుట్టూ అల్లుకున్న సాలెగూడులా మారింది. కుటుంబం, కెరీర్, అభివృద్ధి వంటివి మనిషి జీవన శైలిని పూర్తిగా మార్చేశాయి. స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, టాబ్లెట్లు మన రోజువారీ జీవితాల్లో అంతర్భాగమయ్యాయి. ఉద్యోగాలు ఎక్కువగా డిజిటల్ మాధ్యమాలపై ఆధారపడటం, పిల్లల నుంచి పెద్దల వరకూ గంటల తరబడి స్క్రీన్ల ముందే గడపడం ఇప్పుడు కామన్ అయింది. దీని మూలంగా దృష్టి లోపాలు, కళ్లు పొడివారడం, మయోపియా వంటి కంటి సమస్యలు వృద్ధి చెందుతున్నాయి. ఆధునిక జీవనశైలితో ముడిపడిన పిల్లల్లో మయోపియా కేసులు ప్రపంచవ్యాప్తంగా రెట్టింపు అయినట్లు ఇటీవల ఓ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన హెచ్చరిస్తోంది.ప్రకృతితో మమేకంకావడం తగ్గడం, నిత్యం వర్క్ ఫ్రమ్ హోమ్, స్క్రీన్ టైమ్ పెరగడం, శారీరక చలనం తగ్గిపోవడం వంటి అంశాలు కంటి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడమేగాక చిన్న వయసులోనే అంధత్వం బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఏడాది అక్టోబర్ రెండో గురువారం 'ప్రపంచ దృష్టి దినోత్సవం' జరుపుకుంటు న్నారు. కంటి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, అంధత్వాన్ని నివారించ డంపై అవగాహన కల్పించడంలోభాగంగా ఒక్కో ఏడాది ఒక్కో థీమ్‌తో ఈ కార్యక్రమం నిర్వహిస్తుంటారు. గతేడాది 'మీ కళ్లను ప్రేమించండి' అన్న థీమ్ ప్రతి మనిషిలో కంటి ఆరోగ్యంపై మక్కువ పెంచాలని పిలుపునిచ్చింది. 'కళ్లు మనసుకు అద్దం లాంటివి' అంటారు షేక్స్పియర్, మన జీవితంలో 80 శాతం సమాచారాన్ని కళ్ల ద్వారానే గ్రహిస్తామట. ఎవరైనా చూపు కోల్పోయినప్పుడు, అది వారి జీవితంలోని ప్రతి అంశాన్ని ప్రభావితం చేస్తుంది. కళ్లను ప్రేమించడం అంటే, వాటిని జాగ్రత్తగా చూసుకోవడం, వాటికి అవసరమైన రక్షణ ఇవ్వడం. పిల్లలైనా, పెద్దలైనా సాధ్యమైనంత వరకూ డిజిటల్ స్క్రీన్లకు దూరంగా వుండాలి. అంతేకాదు. ప్రతి ఏడాది కార్యాలయాల్లో 350 లక్షల కంటి గాయాలు సంభవిస్తున్నాయని అంచనా. అన్ని అంధత్వ కేసుల్లో.. 90 శాతం అంధత్వాన్ని ముందుగానే గుర్తిస్తే నివారించవచ్చు లేదా చికిత్స చేయవచ్చు. చిన్న సమస్యే కదా అని నిర్లక్ష్యం చేస్తే.. అది పెద్ద సమస్యగా మారే ప్రమాదం వుంది. ఇక్కడ అవగాహన కీలక పాత్ర పోషిస్తుంది. 'మీరు ఎక్కువగా మనిషి కంటే మెషీన్లకే సమయం కేటాయిసే.. క్రియేటివిటీని కోల్పోతారు' అంటారు యాపిల్ సంస్థ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్. ఉద్యోగపు ఒత్తిడిలో,డిజిటల్ స్క్రీన్లు, రేడియేషన్ల మధ్య ఆధునిక జీవనశైలికి తలొగ్గినా.. కంటిచూపును ఆరోగ్యంగా వుంచుకోవాలి. మన కళ్లను మనం ప్రేమించాలి. ఇది ప్రపంచ దృష్టి దినోత్సవ సందేశం.

# భూమిని బట్టే దిగుబడి



పెరటి తోటల్లో పండ్ల మొక్కలు పెంచుకోవడానికి చాలామంది ఆసక్తి చూపుతారు. నచ్చిన మొక్కను తీసుకొచ్చి నాటుతారు. అయితే, ఎన్ని సస్యరక్షణ చర్యలు చేపట్టినా.. కొన్ని మొక్కల్లో ఎదుగుదల ఉండదు. ఎత్తు పెరిగినా.. దిగుబడి మాత్రం కనిపించదు. ఇందుకు కారణం.. భూమిలో ఉండే సమస్యలే! పండ్ల మొక్కలు ఏపుగా, దృఢంగా పెరిగినప్పుడే దీర్ఘకాలం దిగుబడిఇస్తాయి. అందుకోసం మొక్కల్లో పొడవైన, బలమైన వేరు వ్యవస్థ ఉండాలి. అందుకు అనువైన భూమి ఉన్నప్పుడే.. వేరు వ్యవస్థ బలంగా తయారవుతుంది. లేకుంటే మొక్కల్లో ఎదుగుదల, దిగుబడి కూడా తగ్గుతుంది. అలా కాకుండా ఉండాలంటే.. పండ్ల మొక్కల పెంపకానికి ముందే భూపరీక్షలు చేయించాలి. నేల లోతు, రకాన్ని బట్టి అనువైన పండ్ల మొక్కలను ఎన్నుకోవాలి. మొక్కల వేరువ్యవస్థకు ఆటంకం కలిగించని నేలల్లో పండ్ల మొక్కలు బాగా పెరుగుతాయి. ఇక భూమిలో సున్నపు పొరలు ఉంటే పండ్ల మొక్కల వేర్లు సరిగాపెరగవు. భూమిలో సున్నం అధికంగా ఉంటే, మొక్కల పెరుగుదలకు అవసరమైన ఇనుము, మాంగనీసు వంటి సూక్ష్మపోషకాలు అందకుండా పోతాయి. దాంతో, వాటి ఎదుగుదల తగ్గిపోయి, మొక్కలు బలహీనంగా తయారవుతాయి. కాబట్టి, పండ్ల మొక్కల పెంపకానికి ఎంచుకున్న పెరటిలో సున్నపు పొరలు లేకుండా చూసుకోవాలి. అంతేకాకుండా.. నీరు సులభంగా ఇంకిపోయే ఎర్రగరప నేలలు, ఒండ్రు భూములు పండ్ల మొక్కల పెంపకానికి చాలా అనుకూలంగా ఉంటాయి. నీరు సరిగా ఇంకని బరువైన బంక భూములు అంత అనుకూలంగా ఉండవు. ఇక నేల లోతును బట్టి కూడా మొక్కల ఎంపిక ఉంటుంది. 90 సెం.మీ. మించి ఉంటే.. మామిడి, సపోట, పనస, నేరేడు లాంటి మొక్కలు పెంచుకోవచ్చు. 60–90 సెం.మీ మధ్యలో ఉంటే.. జామ, దానిమ్మ, రేగు, నిమ్మ, ఉసిరికి అనుకూలంగా ఉంటుంది. అదే.. 45–60 సెం.మీ ఉంటే.. అరటి, బొప్పాయి, సీతాఫలం లాంటివి మంచి దిగుబడిని అందిస్తాయి. కాబట్టి, నేల రకాన్ని బట్టి పండ్ల మొక్కలను ఎంపిక చేసకోవాలి. ఈ విషయంలో రాజీపడితే.. కేవలం రెండుమూ డేళ్లలోనే మొక్కలు చనిపోయే అవకాశం ఉంటుంది.

# భారత్‌కు తలనొప్పిగా బంగ్లా పరిణామాలు !

ఏదేశాన్ని తిన్నగా బతకనీయకుండా ఆటలాడడం అమెరికాకు అలవాటుగా మారింది. అన్ని దేశాలపైనా ఆంక్షలు విధించడం, మోయలేని సుంకాలు విధించడం, బెదిరించడం పరిపాటిగా మారింది. తాజాగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే, 500 శాతం పన్నులు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిం చారు. ప్రపంచ దేశాలన్నీ తన కనుసన్నల్లో ఉండాలన్న కోరిక అమెరికాలో బలంగా నాటుకుంటోంది. అందుకు అవసరమైన అన్ని కుయుక్తులు పన్నుతోంది. ఒక్కో దేశంలో వేలుపెడుతూ వాటిని కంట్రోల్ చేస్తోంది. ఇజ్రాయిల్‌ను అడ్డం పెట్టుకుని పాలస్తీనాపై దాడికి తెగించింది. ఇరాన్, ఖతార్‌లపైనా విరుచుకు పడింది. అలాంటి అవకాశం లేని చోట్ల రాజకీయంగా వేలుపెట్టి అక్కడున్న పాలకులను మార్చేస్తోంది. ఒక్క భారత్‌లోనే అది సాధ్యం కావడం లేదు. చైనాలో అస్సలు సాధ్యం కాదు. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కావడం, విభిన్న మతాలు, కులాల సమాహారం కావడంతో ఇక్కడ దాని పప్పులు ఉడకలేదు. ఇక్కడా రకరకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవలి వరుస ఆందోళనలు చూస్తుంటే సిఐఎ బాగా పని చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. మన పక్కనే ఉన్న బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించడంలో పరోక్షంగా అమెరికా పాత్ర ఉంది. అలాగే పాక్‌ను మరోమారు దువ్వుతున్నారు. నేపాల్‌లో గొడవలు సృష్టించారు. భారత్‌ను దెబ్బతీసేందుకు చుట్టుపక్కల దేశాల్లో అలజడులు సృష్టిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆంక్షలు విధించారు. వీసాల విషయంలో అనేక రకాల నిబంధలను పెట్టారు. బంగ్లాదేశ్‌నే తీసుకుంటే అక్కడా అలజడుల వెనక అమెరికా హస్తం ఉందని అంతర్జాతీయ నిపుణులు ఆరోపిస్తున్నారు. ఇతరదేశాల్లో వేలు పెట్టడం వల్ల తాము చాలా నష్టపోయామని అమెరికా ఇంటిలిజెన్స్ చీఫ్ తులసీగబ్బార్ ఆమధ్య అంగీకరించారు. అయినా వెనకటి గుణమేల మారు అన్న చందంగా అమెరికా పరిస్థితి ఉంది. బంగాదేశ్‌లనే తీసుకుంటే అక్కడ హసీనాను గద్దె దించడం, యూనస్‌ను గద్దెనెక్కిం చడం చకచకా జరిగి పోయాయి. ఇప్పుడు హసీనాకు ఉరిశిక్షను కూడా విధించారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం రసాయన ఆయుధాల పేరుతో ఇరాక్‌పై దాడిచేసి అక్కడ సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని అమెరికా గద్దె దింపింది. అలాగే సద్దాంను విచారణ పేరుతో బంధించి ఉరితీసే వరకు నిద్రపోలేదు. సరిగ్గా ఇప్పుడు బంగ్లాదేశ్‌లో జరుగుతున్న తీరు కూడా ఇరాక్‌ను పోలివుంది. హసీనా భారత్‌కు అనుకూలంగా ఉండడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదని అర్థం అవుతోంది. అందుకే ఆమెను పదవీచ్యుతురాలిని చేశాక భారత్‌లో ఆశ్రయం పొందారు. ఇప్పుడు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మరణశిక్షకు అర్హురాలని అక్కడి ట్రిబ్యునల్ నిర్ణయించింది. ముగ్గురు సభ్యుల ఈ ట్రిబ్యునల్ హసీనా ఎన్నో దుర్మార్గాలకు పాల్పడిందని ఏకరువు పెట్టింది. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న వారిని కాల్చిపారేయమని ఆమె ఆదేశించారని, డ్రోన్లు, హెలికాప్టర్లు ఉపయోగించి మరీ నిరసనకారులపై మారణాయుధాలతో విరుచుకుపడమని భద్రతాబలగాలను ఒత్తిడిచేశారని న్యాయమూర్తులు తేల్చారు. అధికారంలో కొనసాగడానికి అత్యంత అమానుషంగా ప్రవర్తించా రంటూ, తీవ్రంగా గాయపడిన నిరసనకారులను సకాలంలో ఆస్పత్రికి తరలించడానికి కూడా భద్రతాదళాలు నిరాకరించాయని న్యాయమూర్తులు ప్రకటించారు. తీర్పు ఇవ్వడంలో జాప్యం జరిగినందుకు క్షమించమని కూడా ఒక న్యాయమూర్తి అన్నారు. తీర్పు వెలువడగానే, యూనిస్ ప్రభుత్వం హసీనాను తమకు అప్పగించమని డిమాండ్ చేయడం చూస్తూనే ఉన్నాం. ట్రిబ్యునల్ తీర్పు ఎలా రాబోతున్నదో ఊహకు అందనిదేమీ కాదు. సరిగ్గా యాభైయేళ్ళక్రితం జరిగిన సైనిక కుట్రలో తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులను కోల్పోయి, ఆరేళ్ళపాటు భారత్‌లో ఇందిర నీడన తలదాచుకొని, తిరిగి స్వదేశంలో కాలూని అధికారాన్ని చేజిక్కించుకున్న హసీనా గతం ఇప్పుడు అందరికీ గుర్తుకువస్తోంది. జియావుర్ రహ్మాన్ భార్య ఖలీదాజియామీద అలుపెరగని, సాహసోపేత పోరాటాలు చేశారు. ఇద్దరు బేగంల మధ్య సాగిన ఆధిపత్య పోరాటంలో ముజబూర్ రహ్మాన్ కుమార్తె పైచేయి సాధించారు. ఖలీదా సహా బీఎన్పీ అధినాయకుల నిర్బంధాలు, ఆ పార్టీకి అండగా ఉన్న జమాతే వంటి ఇస్లామిక్ ఛాందసశక్తులను అధికారికంగానూ, అనధికారికగానూ హసీనా చీల్చిచెండాడారు. హసీనా పాలనలో బంగ్లాదేశ్ వేగంగా వృద్ధిచెందింది. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి, పేదరిక నిర్మూలనలోనూ మంచిపేరు తెచ్చుకుంది. తనకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమంపట్ల హసీనా నిర్దయగా వ్యవహరించారన్నదీ వాస్తవమే. ఆ తరువాత ఆమె దిగివచ్చినా, అప్పటికే పరిస్థితి చేజారింది. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం తన లక్ష్యాన్ని సాధించు కున్న తరువాత నిజానికి చల్లారినా, స్వల్పకాలంలోనే తిరిగి రాజుకోవడం వెనుక జమాత్ ఇస్లామీ, బీఎన్పీ ఉండటంతో ఆమె కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని అంటారు. పాకిస్థాన్ ఒత్తిడి కారణంగా అమెరికా, దాని మిత్రదేశాలు కొన్ని ఆమెకు పూర్తి వ్యతిరేకంగా వ్యహరించాయి. ఆమె ఢిల్లీ పారిపోయి వచ్చిన తరువాత, బంగ్లాదేశ్‌లో అప్పటినుంచి ఇప్పటివరకూ సాగిన పరిణామాలన్నీ ఆమె పట్ల ఏయే శక్తులు ఏ లక్ష్యాల సాధనకోసం కత్తికట్టాయో తెలియచెబుతాయి. గృహనిర్బంధంలో ఉన్న ఖలీదా విదేశీ చికిత్సతో ఎన్నికలకు సిద్ధపడటం, వేలాదిమంది జమాత్ యోధులు జైళ్ళ నుంచి బయటకు రావడం, ముజబూర్ రహ్మాన్ విగ్రహాలను మాత్రమే కాదు, ఆయన ఆధ్వర్యంలో సాగిన విముక్తి పోరాటాన్ని సైతం చరిత్ర నుంచి చెరిపేసి, అప్పట్లో ఊచకోతకోసిన పాకిస్థాన్‌ను ఘనంగా ఊరేగించడం చూస్తూనే ఉన్నాం. ఓ రకంగా పాకిస్థాన్ ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిది. ఇలా భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌ను, బంగ్లాదేశ్‌ను ఎగదోయడం వెనక ఎవరున్నారన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే పలుమార్లు ఆమె అప్పగిం చాలని యూనిస్ ప్రభుత్వం కోరుతూ వచ్చింది. ఇప్పుడు ఉరిశిక్ష విధించారు. కనుక భారత్ మీద ఒత్తిడి పెంచేందుకు ఇప్పుడు మరో ఆయుధం చేతికి అందివచ్చింది. ఇదంతా పెద్దన్న ఆడిస్తున్న నాటకమని తెలుసుకోవడానికి పెద్దగా తెలివి తేటలు అక్కర్లేదు.

# మైక్రో అబ్జర్వర్స్ పాత్ర చాలా కీలకం





**- గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారానికి 9676845846 కాల్ చేయండి**

**- జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు జి. రవి**

**సూర్యాపేట కలెక్టరేట్, డిసెంబర్ 06 (సూర్య సేన) :** గ్రామ పంచాయతీ ఎన్నికలలో మైక్రో అబ్జర్వర్స్ పాత్ర చాలా కీలక మైనదని జిల్లా సాధారణ ఎన్నికలపరిశీలకులు జి రవి నాయక్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సూక్ష్మ పరిశీలకులు, జోనల్ ఆఫీసర్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు జి.రవి నాయక్ మాట్లాడుతూ త్వరలో 3 విడతలలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎన్నికలలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమని అన్నారు. ఒకరోజు ముందుగానే సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ స్టేషన్ కు చేరుకొని పోలింగ్ కేంద్రాన్ని సూక్ష్మంగా పరిశీలించి ఎన్నికలు సజావుగా సాగే

విధముగా చూసే బాధ్యత సూక్ష్మ పరిశీలనకు ఉంటుందని తెలిపారు. వారి నివేదికలు కచ్చితంగా ఎన్నికల నిబంధనలకు లోబడి సమర్పించాలని చెప్పారు. అలాగే జోనల్ అధికారులు 7,8 గ్రామ పంచాయతీలకు ఒక రూట్ మ్యాప్ ఏర్పాటు చేసుకొని ఎలక్షన్ సిబ్బందిని, పోలీసు సిబ్బందిని, పోలింగ్ సామాగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు చేర్చే విధంగా బాధ్యత తీసుకోవాలని అన్నారు. అలాగే పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో అత్యవసరంగా ఏమైనా పోలింగ్ మెటీరియల్ కావాలన్నా, సిబ్బందికి భోజనాలు చూసే బాధ్యత జోనల్ అధికారి కి ఉంటుందని తెలిపారు. ట్రైనింగ్ లో ఇంకా ఏమైనా సందేహాలు, సలహాలు కావాలన్నా ట్రైనర్ను సంప్రదించి తెలుసుకోవాలని, ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ విధులు నిర్వహించాలని తెలిపారు.

తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్స్ భాధ్యతగా పనిచేయాలని, జోనల్ అధికారులకు 7, 8 పోలీస్ స్టేషన్స్ మీ పరిధిలో ఉంటాయని, ప్రతి పోలింగ్ స్టేషన్ ను పరిశీలించాలని, ఆ పోలింగ్ స్టేషన్ నివేదిక సంబంధిత అధికారుల వద్ద ఉంటుందని అట్టి నివేదిక ప్రకారంగా నడుచుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి పోలింగ్, పోలీస్ సిబ్బందిని, పోలింగ్ మెటీరియల్ అలాగే పోలింగ్ రోజున పోలింగ్ సిబ్బందికి ఆహారము, అత్యవసరం అయితే కావాల్సిన మెటీరియల్ చేరవేసే బాధ్యత జోనల్ అధికారికి ఉంటుందని, పోలింగ్ రోజు మండల కేంద్రానికి, సమస్యాత్మక గ్రామాలకు దగ్గరగా అందుబాటులో ఉండాలని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, లీడ్ బ్యాంక్ మేనేజర్, ట్రైనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారానికి 9676845846 కాల్ చేయండి

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏవైనా సమస్యలు, సమాచారాన్ని తెలియజేసేందుకు తన ఫోన్ నెంబర్ 9676845846 కు తెలియజేయాలని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు, ఐ ఏ ఎస్ అధికారి రవి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుత వాతావరణం లో సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అదే సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూ.చా తప్పకుండా పాటించాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన,అలాగే ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్యలను, ఫిర్యాదులను నేరుగా తన ఫోన్ నెంబర్ కు తెలియజేయాలనిహోఆయనహోకోరారు.



# బడంగ్ పేటను పాతబస్తీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం




**- చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**రంగారెడ్డి, డిసెంబర్ 06 (సూర్య సేన) :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట నియోజకవర్గాన్ని మరో పాతబస్తీ చేయాలని ప్రభుత్వం చూస్తుందని అందుకే బడంగ్ పేట నీ పాతబస్తీలోని చార్మినార్ జోన్ లో కలపాలని చూస్తోందని భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు చేవెళ్ల నియోజకవర్గం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం బడంగ్ పేట బంద్ నేపథ్యంలో బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ ముందు నిర్వహించిన ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో నిజాం పాలన తేవాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చూస్తుందని అందులో భాగంగా బడంగ్ పేటని పాతబస్తీలో కలపాలనే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ ను చార్మినార్ జోన్ లో కలిపితే ఊరుకునేది లేదని తమ ప్రయత్నం నిరంతరాయంగా కొనసాగుతుందని అందులో భాగంగానే ఈ ఉద్యమం చేస్తున్నామని ఈ ఉద్యమం నిరంతరంగా కొనసాగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ క్లస్టర్ 1అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, క్లస్టర్2 అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి రామిడి శూరకర్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడంగ్ పేట బ్రాహ్మణ సంఘం సంఘీభావం.

ఈ ధర్నా కార్యక్రమంలో బడంగ్ పేట బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మంగు రాఘవరావు ఆధ్వర్యంలో పలువురు బ్రాహ్మణ సంఘం నాయకులు మంగు రాఘవరావు, జనగామ సాయి శంకర్రావు, యాదగిరిరావు, నందూరి ప్రకాష్, భువనచంద్ర, గుండమ రాజు బద్రీనాథ్ తదితరులు పాల్గొని తమ సంఘీభావం వ్యక్తం చేశారు




ఈ సందర్భంగా మంగు రాఘవరావు మాట్లాడుతూ బడంగ్ పేటను చార్మినార్ జోన్ లో కలిపితే ఊరుకునేది లేదని తమ ఈ ఉద్యమాన్ని నిరంతరం కొనసాగిస్తామని బడంగ్ పేట, జల్పల్లి, తురకయాంజాల్, మీర్ పేట, మున్సిపాలిటీలను జోన్లను ప్రత్యేకంగా బడంగ్ పేట మున్సిపల్ జోన్ గా ఏర్పాటు చేయాలనిహోడిమాండ్హోచేశారు.

# అంబేద్కర్ సాక్షిగా కార్ల రాజేష్ మృతికి న్యాయం జరగాలి

**కోదాడ ప్రతినిధి, డిసెంబర్ 06 (సూర్యసేన) :** కోదాడ పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డా. గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు డా. సోమశేఖర్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్ల రాజేష్ చిత్రపటానికి కూడా పూలమాల అర్పించి ఆయన మృతికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాజ్యాంగం అమలవుతుంటే, కోదాడలో మాత్రం రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని వ్యాఖ్యానించారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులు కర్ల రాజేష్ అనే మాదిగ యువకుడిని ఇల్లిగల్ కస్టడీలోకి తీసుకుని చిత్రహింసలకు గురిచేసి ప్రాణాలు తీసిన ఘటన తీవ్రంగా ఆక్షేపించాల్సిన విషయమని తెలిపారు. రాజేష్ మృతి చెందీ 20 రోజులు అయినా, చిలుకూరు ఎస్సై, కోదాడ రూరల్ సీఐలపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. వరంగల్‌లో దళిత మహిళను దూషించిన ఎస్సైపై వెంటనే చర్యలు తీసుకున్న పోలీస్ శాఖ, ఇక్కడ ప్రాణం పోయిన కేసులో మాత్రం నిర్లక్ష్యం చూపడాన్ని నేతలు తీవ్రంగా విమర్శించారు. కర్ల రాజేష్ కేసులో ఇద్దరు అధికారులను వెంటనే సస్పెండ్ చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సూర్యాపేట ఎస్పీని డిమాండ్ చేశారు. రాజేష్ సంతాప సభ ఈ నెల 22న కోదాడలో



నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సభకు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా నిరంతర ఉద్యమాలు కొనసాగుతాయని ఎమ్మార్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ వై అశోక్ మాదిగ, బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, బొర్ర బిక్షపతి మాదిగ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, సందే కార్తీక్ మాదిగ, డా. కొమ్ము శేఖర్ మాదిగ, బొజ్జ సైదులు మాదిగ, దుప్పెల్లి అనిల్ మాదిగ, ఏపూరి సత్య రాజు, బచ్చలకూరి వెంకన్న, వేల్పుల శ్రావణ్, అన్నపాక ప్రేమ్ కుమార్, కర్ల శివ, అమరబోయిన కనకారావు, అమరబోయిన హనుమంతు తదితరులుహోపాల్గొన్నారు.

# కోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. లక్ష్మి శారద**

**కోదాడ ప్రతినిధి, డిసెంబర్ 06 (సూర్యసేన) :** కోదాడ కోర్టు నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. లక్ష్మి శారద అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శనివారం కోదాడ కోర్టును ఆమె మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం. రాధాకృష్ణ చౌహాన్ తో కలిసి సందర్శించి కోర్టు హాల్లు, సెక్షన్లు, నూతన భవన నిర్మాణ పురోగతిని సమీక్షించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కోదాడ కోర్టులో కనీస సౌకర్యాలు లేకుండా న్యాయమూర్తులు, న్యాయవాదులు కక్షిదారుల కోసం పనిచేస్తున్నారని, ఇరుకైన గదుల్లో కోర్టుల నిర్వహణ చాలా ఇబ్బందులతో కూడుకుని వుందన్నారు. అందుకోసం నూతన భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి, తక్కువ సమయంలో బిల్డింగ్ ను అందుబాటులో కి తీసుకురావాలన్నారు. అప్పటివరకు చిన్నచిన్న రిపేర్లు చేయించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. బిల్డింగ్ నిర్మాణం కోసం జిల్లా కోర్టు వైపు నుంచి ఒక బిల్డింగ్ కమిటీ వేసి పనుల పర్యవేక్షణ చూస్తామన్నారు. పి.పి.లకు ఒక రూమ్, కక్షిదారులు నిలబడేందుకు నీడ కోసం ఒక షెడ్ కోసం ప్రతిపాదనలు పంపాలని కోరారు. కోదాడ కు జిల్లా అదనపు న్యాయస్థానం ఇవ్వాలని, మోతె మండలంను కోదాడ జురిడిక్షన్ లో కలపాలని, 4 కోర్టులకు సరిపడా స్టాఫ్ ను కేటాయించాలని బార్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తిని పరిశీలిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అదనపు న్యాయమూర్తి ఎం.రాధాకృష్ణ చౌహాన్, సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్, జూనియర్ సివిల్ జడ్జి లు కె.భవ్య, ఎండి ఉమర్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, హుస్సేన్, నవీన్, చలం, ధనలక్ష్మి, రమేష్, సీనియర్ న్యాయవాదులు వై.సుధాకర్ రెడ్డి, మేకల వెంకటరావు, దేవబత్తిని నాగార్జున రావు, పాలేటి నాగేశ్వరరావు, గట్ల నర్సింహారావు, కొండల్ రెడ్డి, ఈదుల కృష్ణయ్య, సాధు శరత్ బాబు, వి రంగారావు, నాళం రాజయ్య, ఎజిపి సంపేట సుధాకర్, రహీం, రామిరెడ్డి, ఏ.పి.పి.లు గౌస్ పాషా, కారింగుల కళ్యాణి, ఆర్ అండ్ బి అధికారులు పవన్, సత్యనారాయణ, కాంట్రాక్టర్ వెంకటేశ్వరరావు, రాజు, పాషా, సంతోష్, రవీందర్ కోర్టు సూపరిండెండ్స్ సంజయ్, సౌమ్య, కె.రజని, సోహెల్, భరత్ తదితరులుహోపాల్గొన్నారు.




# పొనుగోడులో బిఆర్ఎస్‌కు భారీ ఎదురుదెబ్బ



**- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమక్షంలో అరవింద్ రెడ్డి అనుచరులతో కాంగ్రెస్‌లో చేరిక**

**గరిడేపల్లి ప్రతినిధి, డిసెంబర్ 06 (సూర్య సేన) :** గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు జోగు అరవింద్ రెడ్డి శనివారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో అధిక సంఖ్యలో చేరికలను నిర్వహించారు. అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పించుకున్నారు. ఈ చేరికతో మండల రాజకీయాల్లో చిచ్చరపిడుగు రేగినట్టైంది. చేరికల్లో మాజీ ఉపసర్పంచ్ గండ్ర సైదిరెడ్డి, హుజూర్నగర్ నియోజకవర్గ నాయకుడు జోగు రవీందర్ రెడ్డి, ఏడిపాల నర్సిరెడ్డి, రైతు సమన్వయ డైరెక్టర్ కుర్రి వెంకన్న, బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు నందిపాటి సామ్రాట్, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ షేక్ పాలజాని, ప్రధాన కార్యదర్శి షేక్ జాన్ షరీఫ్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మిడిసిన మెట్ల రాంబాబు తదితర నాయకులు ఉన్నారు. నేలపట్ల శ్రీనివాస్ గౌడ్, నేలపట్ల అశోక్, మల్లికంటి ఉపేందర్, జూలకంటి నరేష్, అప్పికట్ల కిరణ్, అవిరెల్లి వాసు, నందిపాటి పృథ్వి, మిడిసిన మెట్ల వీరప్రసాద్, శశి రెడ్డి, నాగేష్, ఫకీర్, ఖాదర్ బాబు, సైదా, లాలు తదితరులు కూడా కాంగ్రెస్‌లో చేరారు. గ్రామస్థాయిలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో భారీ మార్పిడి జరగడంతో పొనుగోడు రాజకీయాలు కొత్త దిశలో సాగనున్నాయని స్థానిక రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# పశు ఔషధ బ్యాంక్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విరాళం

**కోదాడ ప్రతినిధి, డిసెంబర్ 06 (సూర్యసేన) :** కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో ఏర్పాటు చేసిన పశు ఔషధ బ్యాంక్ కు ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చలిమెల్ల వెంకట లక్ష్మారెడ్డి మూగజీవాల ఆరోగ్య పరిరక్షణకు తనవంతు సాయంగా రూ.5,000/- విలువైన ఔషధాలను జిల్లా పశువైద్యాధికారి డా. దామెరచర్ల శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. గతంలో శ్రీ సత్య సాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో పలు ప్రాంతాల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ పశుపోషకులకు మద్దతుగా నిలిచిన లక్ష్మారెడ్డి, శనివారం ప్రాంతీయ పశువైద్యశాల సందర్శన సందర్భంగా ఔషధ బ్యాంకు గోడబోర్డులో దాతల వివరాలను రాస్తుండటాన్ని గమనించారు. మూగజీవాల పట్ల తనకున్న ప్రేమతో తక్షణమే విరాళం అందించేందుకు ముందుకు వచ్చారు. పశు ఔషధ బ్యాంకు ద్వారా పశుపోషకులకు నాణ్యమైన మందులు మార్కెట్ ధరల కంటే నాలుగు నుంచి ఐదు రెట్లు తక్కువగా, కంపెనీ తయారీ ధరలకే అందుతున్నాయని డా. శ్రీనివాసరావు వివరించారు. దీంతో పెట్టుబడి తగ్గి, పశు ఆరోగ్యం మెరుగై, పాడి పరిశ్రమ మరింత లాభసాటిగా మారుతోందన్నారు. ఇదంతా దాతల సహకారంతోనే సాధ్యమవుతోందని, ముందుకు వచ్చి సహాయం చేస్తున్న ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. ఈ



సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగి, సత్యసేవ సమితి సభ్యుడు, జంతు ప్రేమికుడు అయిన చలిమెల్ల వెంకట లక్ష్మారెడ్డి సేవల్ని హాజరైన వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య, రామాపురం పశువైద్యాధికారి డా. బి. శ్రీనివాస్, సిబ్బంది సాయి కృష్ణ, రాజు, చంద్రకళ, హరికృష్ణ తదితరులుహోపాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు....

**- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి**

**కోదాడ ప్రతినిధి, డిసెంబర్ 06 (సూర్యసేన) :** భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంపాటి శ్రీను ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో పార్టీ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని భారత పౌరులకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. రాజ్యాంగానికి అనుగుణంగానే బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం నేడు అమలు చేస్తుందని, విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించి వారి అభివృద్ధికి పాటు పడుతున్నామన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, కాంపాటి శ్రీను, కందుల కోటేశ్వరరావు, చింతాబాబు మాదిగ, గంధం యాదగిరి, పంది తిరపయ్య, బషీర్,పిడతల శ్రీను, గంధం పాండు, గుండపంగు రమేష్, పుల్లయ్య, శేషు, పాలూరి సత్యనారాయణ, చౌడం హనుమంతరావు, బాజాన్, జనార్ధన్, అశోక్, లక్ష్మీనారాయణ, అలీ భాయ్, రహీం, ముస్తఫా తదితరులుహోపాల్గొన్నారు.





# మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



కోదాడ ప్రతినిధి, డిసెంబర్ 06 (సూర్యసేన) : కోదాడ మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు పిడతల శ్రీను మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు పేదలకు అందజేస్తున్నాయన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు పిడతల శంకర్రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లచ్చిమల్ల రామ్మోహన్ రావు, సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి చింతల రమేష్, జిల్లా నాయకులు పాలడుగు నాగరాజు, మాల మహానాడు జిల్లా కార్యదర్శి కామల్ల ప్రవీణ్ కుమార్, అడ్వకేట్ పీడతల హనుమంతరావు,పిడతల శ్రీనుబాబు, దారా ఆనంద్, లచ్చిమల్ల కృష్ణ, కిరణ్, ఉపేందర్, రాజేష్, అంజి, వేణు, నాగార్జున, పుల్లయ్య తదితరులుహాపాల్గొన్నారు.

# గండూరి షాపింగ్ మాల్ అధినేత కృపాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు...





సూర్యాపేట టౌన్, డిసెంబర్ 06 (సూర్య సేన) : జిల్లా కేంద్రంలోని గండూరి షాపింగ్ మాల్ వద్ద మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ , స్మిర్ణ మినిస్ట్రీస్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్మిర్ణ మినిస్ట్రీస్ - సూర్యాపేట రెవ అజర్య మిట్టగడప ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏసుక్రీస్తు ప్రభువు చూపిన బాటలో మనమంతా నడవాలని, సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్,పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని తెలిపారు.క్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు.శాంతి, కరుణ, సహనం, ప్రేమలకు క్రీస్తు బోధనలు నిర్వచనాలని అన్నారు.ఈ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్, గండూరి మంగా, బిక్షం, వెంకట్, సందీప్ తదితరులుహాపాల్గొన్నారు.

# హుజూర్నగర్ లో 226 మందిపై బైండోవర్

**- ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు కఠిన చర్యలు**
**- హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు**




హుజూర్నగర్ ప్రతినిధి, డిసెంబర్ 06 (సూర్య సేన) : గ్రామ పంచాయితీ ఎన్నికలు శాంతియుతంగా, ఎటువంటి అంతరాయాలు లేకుండా సజావుగా జరగేందుకు హుజూర్నగర్ సర్కిల్ పోలీస్ విభాగం కఠిన చర్యలు చేపట్టిందని హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చరమంద రాజు తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుండి గతంలో నేరాల్లో పాల్గొన్న, బెల్ట్‌షాపులు నడిపేవారు, ఎన్నికల సమయంలో సమస్యలకు కారణం కావచ్చిన, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను గుర్తించి ఐదు పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ఇప్పటి వరకు మొత్తం 226 మందిని సంబంధిత తహసీల్దార్ ముందుకు హాజరుపరచి బైండ్ ఓవర్ చేసినట్లు చెప్పారు.


ఈ చర్యల్లో భాగంగా శనివారం హుజూర్నగర్ మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన ముగ్గురు, గోపాలాపురం గ్రామానికి చెందిన ముగ్గురు, మట్రిగూడెం గ్రామానికి చెందిన ఒకరిని హుజూర్నగర్ మండల తహసీల్దార్ ఎదుట హాజరుపర్చి రూ. 2 లక్షల బాండ్‌పై బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియను ఎస్ఐ బి. మోహన్ బాబు పర్యవేక్షించారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంతంగా జరగాలంటే ప్రజలు, రాజకీయ పార్టీలు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో సహకరించాలని, ఎవరైనా చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ చరమంద రాజుహాహెచ్చరించారు.

## కార్మికుల కన్నీళ్లను తుడిచేది ఎప్పుడు?ప్రభుత్వం జోక్యం చేసుకోవాలంటూ సీఐటీయూ డిమాండ్

గరిడేపల్లి ప్రతినిధి, డిసెంబర్ 06 (సూర్య సేన): గరిడేపల్లి మండల సీఐటీయూ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో మండల భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధం) అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు మాట్లాడుతూ "కష్టాల కడలిలో కార్మిక కుటుంబాలు మునిగిపోతున్నాయైనా, ఎవరు అధికారంలోకి వచ్చినా కార్మికుల పరిస్థితి మాత్రం మారడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్త్ చెకప్‌ల పేరుతో కార్మికుల సొమ్ము వృథా అవుతుందని, ప్రమాద మరణం, సహజ మరణం, పూర్తి,పాక్షిక అంగవైకల్యానికి సంబంధించిన సంక్షేమ పథకాలను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించే విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే పూర్తిగా నిర్వహించాలి అని డిమాండ్ చేశారు. పనిచేసే కార్మికులకు వేలిముద్రలు పడవు అనే కొత్త విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, గతంలో పెండింగ్‌లో ఉన్న క్లైమ్స్‌ను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని కోరారు. కార్మిక సంక్షేమ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణం భర్తీ చేసి, ఇన్‌చార్జ్ అధికారులను శాశ్వతంగా నియమించాల్సిన అవసరంహాఉందనిహాతెలిపారు.



## పంచాయతీ కోడ్- ప్రజావాణి రద్దు



**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట కలెక్టరేట్, డిసెంబర్ 06 (సూర్య సేన) : గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి(కోడ్) అమలులో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 17 వరకు గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమలలో ఉంటుందని అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు సమర్పించేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు . గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఆయనహాస్పష్టంహాచేశారు.

# ప్రపంచానికి దిక్సూచి మహనీయులు డాక్టర్ అంబేద్కర్

**- 69వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**
**- మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి**



సూర్యాపేట, డిసెంబర్ 06 (సూర్య సేన): ప్రపంచం గర్వించదగ్గ మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు శనివారం భారతరత్న, మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని చర్చి కాంపౌండ్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, చిన్న శ్రీరాములు మాదిగ, మాల మహానాడు అధ్యక్షులు, వల్దాన్ జానీ, రాజశేఖర్ తదితరులుహాపాల్గొన్నారు

# తెలంగాణను దేశంలో నంబర్-1 మోడల్‌గా చేస్తా - సీఎం రేవంత్





నల్లగొండ/దేవరకొండ, డిసెంబర్ 06 (సూర్య సేన) : తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి దిశను నిర్ణయించే మోడల్‌ను త్వరలో ప్రకటించబోతున్నామని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వెల్లడించారు. వరి ఉత్పత్తి, శాంతిభద్రతలు, మాదక ద్రవ్యాల నియంత్రణ, విద్య%-%వైద్య రంగాల్లో తెలంగాణ ఇప్పటికే దేశంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు.

- గ్లోబల్ సమ్మిట్‌లో తెలంగాణ విజన్ ఆవిష్కరణ

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్తు వ్యూహాలను తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్లో ప్రపంచ దేశాలకి చూపించనున్నట్టు సీఎం తెలిపారు. 100 దేశాల ప్రతినిధులు హాజరుకానున్న ఈ సమ్మిట్‌లో తెలంగాణ మోడల్‌ను ప్రదర్శిస్తామని చెప్పారు.

- పేదల సంక్షేమం మా లక్ష్యం : సీఎం అన్నారు

పేదవారి ఆకలిని తీర్చినప్పుడే సంక్షేమానికి సార్థకత ఉంటుందని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో పేదలకు అందిస్తున్న సన్నబియ్యం దేశంలో ఎక్కడా లేనిదని, ఆ పథకం ఇప్పుడు దేశానికే ఆదర్శమైందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు, గిరిజన%-%ఆదివాసీ ప్రాంతాలకు అదనంగా 25 వేల ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు..

- గిరిజన%-%ఆదివాసీలకు ప్రత్యేక అభివృద్ధి చేస్తామన్నారు

మద్దిమడుగులో సేవాలాల్ మహారాజు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డి చదివిన పాఠశాల అభివృద్ధికి రూ.6 కోట్లు, దేవరకొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.

- దేవరకొండకు నర్సింగ్ కాలేజీ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు

పట్టుదలగా ప్రయత్నించి దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

- జిల్లా అభివృద్ధికి ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తానన్నారు

కాంగ్రెస్ తెలంగాణకు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నిలబెడుతోంది. జిల్లాల వారీగా అభివృద్ధి కార్యక్రమాలపై నెలాఖరులోపు మంత్రులు సమీక్ష నిర్వహిస్తారు అని సీఎం అన్నారు.

- దేవరకొండలో సీఎం ప్రారంభించిన%-%శంకుస్థాపన చేసిన పనులు
- రూ.13 కోట్లు %-% దేవరకొండ మున్సిపాలిటీ సీసీ రోడ్లు
- రూ.2.5 కోట్లు %-% అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ
- రూ.50 కోట్లు %-% సీసీ డ్రైన్లు
- రూ.2 కోట్లు %-% ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ట్రాక్%-%అభివృద్ధి
- రూ.2 కోట్లు %-% బీఎన్‌ఆర్ పార్క్ అభివృద్ధి
- రూ.11.33 కోట్లు %-% మహిళా సంఘాలకు బ్యాంకు చెక్కుల పంపిణీ..

ప్రజా పాలన%-%ప్రజా విజయోత్సవాలు లో భాగంగా దేవరకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్సీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులుహాపాల్గొన్నారు.



## బాలెంల గ్రామంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



సూర్యాపేట రూరల్, డిసెంబర్ 06 (సూర్య సేన) : మండల పరిధిలోని బాలెంల గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఆయన వెంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులుహాఉన్నారు.

## బిఆర్ఎస్ పైఏడుపు తప్ప సీఎం చేసింది ఏముంది: హరీష్ రావు



రంగారెడ్డి, డిసెంబర్ 06 (సూర్య సేన) : తెలంగాణ సీఎం అబద్ధాల ప్రచారంతో వాస్తవాలు మరుగున పడిపోవని కెసిఆర్ చేసిన సంక్షేమాన్ని ప్రజలు మర్చిపోరని హరీష్ రావు తెలిపారు .రెండేళ్లుగా బి ఆర్ ఎస్ పైఏడవడం తప్ప రేవంత్ తీసింది ఏమీ లేదని దుయ్యబట్టారు అనాలోచిత నిర్ణయంతో ఎన్ఎల్బీసీలోఎనిమిది మంది ప్రాణాలుబలిగొన్నారు. ఏపీ అక్రమంగాతరలించకపోతున్న డిపిఆర్లురూపొందిస్తున్న పట్టించుకోవడం లేదు. ఫుట్బాల్ ఆటపై ఉన్నసర్ద పాలన పై లేకపోవడం సిగ్గుచేటు అనిహాధ్వజమెత్తారు.

# మూడో విడత ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి




**- జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట, డిసెంబర్ 06 (సూర్య సేన) : మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కు అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చివరి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలక్షన్ విధులు కేటాయించిన సిబ్బంది సర్పంచ్ వార్డు సభ్యుల స్క్రూటీని, ఉప సంహరణ అనంతరం పోలింగ్ కు సక్రమమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని పోలింగ్ స్టేషన్లో మౌలిక సదుపాయాలు చూసుకోవాలని అలాగే ఫెసిలిటేషన్ సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, మెటీరియల్ పంపిణీ, వాహనాలు ఏర్పాట్లు చేసుకోవాలని పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి స్టేజి 1 ఆర్ ఓ లు 37 ఏ రిజిస్టర్ లో సర్వీస్ ఓటర్ల వివరాలు నమోదు చేయాలని, స్టేజి 2 ఆర్ ఓ లు 37 సి రిజిస్టర్ లో ఎన్నికలలో విధులు నిర్వహించే వారి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు.

రిటర్నింగ్ అధికారులు సంబంధిత గ్రామ పంచాయతీ లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అన్ని మౌళిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని అలాగే పోలింగ్ తరువాత ఓట్లను కౌంటింగ్ చేయుటకు తగ్గిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, డివిజనల్ పి ఓ నారాయణరెడ్డి తదితరులుహాపాల్గొన్నారు.

# దేశ జీడీపీ వృద్ధి అంచనాను 7.4 శాతానికి పెంచిన ఫిచ్

**ముంబై, డిసెంబర్, 6 (సూర్యసేన ప్రతినిధి):** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి అంచనాలను గణనీయంగా పెంచుతున్నట్టు ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిచ్ రేటింగ్స్ గురువారం ప్రకటనలో తెలిపింది.దేశంలో వినియోగం వ్యయం పుంజుకోవడం, జీఎస్టీ సంస్కరణల ద్వారా సెంటిమెంట్ మెరుగుపడటంతో 2025-26కి సంబంధించి దేశ జీడీపీ 6.9 శాతం నుంచి 7.4 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ద్రవ్యోల్బణం తగ్గడం వల్ల డిసెంబర్‌లో మరో పాలసీ రేటు కోతకు అవకాశం ఉందని అభిప్రాయపడింది.

ఇప్పటికే 2025లో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) 2025లో ఇప్పటివరకు 100 బేసిస్ పాయింట్ల కోత విధిస్తూ, రెపో రేటును 5.25 శాతానికి చేర్చింది. ఇప్పటికే జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 8.2 శాతంగా పెరిగింది. అంతకుముందు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతం కంటే ఎక్కువ వృద్ధి నమోదవడం విశేషం. ఇక, ఈ ఆర్థిక సంవత్సరంలో చివరి త్రైమాసికానికి వృద్ధి నెమ్మదించవచ్చు. అయినప్పటికీ పూర్తి ఆర్థిక సంవత్సరానికి తాము వృద్ధి అంచనాను 6.9 శాతం నుంచి 7.4 శాతానికి సవరిస్తున్నామని డిసెంబర్ నెలకు సంబంధించిన గ్లోబల్ ఎకనమిక్ ఔట్‌లుక్ నివేదికలో ఫిచ్ పేర్కొంది. ఈ ఏడాది భారత వృద్ధికి ప్రజల ఖర్చు ధోరణి ఎక్కువగా దోహదపడింది. దీనికి కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణలు మరింత మద్దతిచ్చాయని ఫిచ్ వెల్లడించింది.




## ఫిన్‌ఫ్లూయెన్సర్ అవధూత్ సాఠేపై సెబీ నిషేధం..




**ముంబై, డిసెంబర్, 6 (సూర్యసేన ప్రతినిధి):** ఆర్థిక వ్యవహారాల ఇన్‌ఫ్లూయెన్సర్ అవధూత్ సాఠేకు సెబీ ఊహించని షాక్ ఇచ్చింది. ఈ మేరకు ఆయనతో పాటు భార్య గౌరీ సాఠే, వారి కంపెనీ అవధూత్ సాఠే ట్రేడింగ్ అకాడమీ ని ఏకంగా స్టాక్ మార్కెట్ నుంచి శాశ్వతంగా నిషేధించింది. గురువారం జారీ చేసిన ఆదేశాల మేరకు వారి నుంచి రూ.546 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రముఖ స్టాక్ మార్కెట్ ట్రైనర్‌గా అవధూత్ సాఠేకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షల మంది ఫాలోవర్స్ ఉన్న విషయం తెలిసిందే. మొదట విద్య పేరుతో కోర్సులు అమ్మారు. అనంతరం తన క్లాసుల్లో రియల్ టైమ్‌లో షేర్లు కొనండి, అమ్మండి, ఎంట్రీ ధర ఇద్దాం, స్టాప్‌లాస్ ఇద్దాం, టార్గెట్ ఇద్దాం అంటూ నేరుగా ట్రేడింగ్ సలహాలు ఇవ్వడం మొదలుపెట్టాడు. దీంతో ఒక్కొక్కరు రూ.6.75 లక్షల వరకు ఫీజు కట్టి ప్రీమియం వాట్సాప్ గ్రూపుల్లో చేరారు. ఈ విషయంలో 2024లోనే సెబీ వార్నింగ్ ఇచ్చినా.. అవధూత్ సాఠే యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు చేస్తూ ప్రైవేట్ వాట్సాప్ గ్రూపుల్లో తన దందా కొనసాగించాడు. దీంతో సెబీలో రిజిస్టర్ చేయించుకోకుండా పెట్టుబడి సలహాదారుగా ఆయన పనిచేశారని, లాభాలు చూపించి నష్టాలను దాచి అందరినీ మోసం చేశారని అభియోగాలు ఉన్నాయి. పైగా గ్యారంటీ రిటర్న్స్ అని తప్పుడు ఆశలు చూపి రిటైల్ ఇన్వెస్టర్లను మోసం చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో సెబీ అవధూత్ సాఠే ట్రేడింగ్ అకాడమీని ఏకంగా స్టాక్ మార్కెట్ నుంచి శాశ్వతంగా నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది. రూ.546 కోట్ల అక్రమ ఆదాయాన్ని బ్యాంక్ ఖాతాల నుంచి స్వాధీనం చేసుకుని ఫిక్స్‌డ్ డిపాజిట్లలో లాక్ చేయించింది.

# వడ్డీ రేట్లను తగ్గించిన ఆర్బీఐ....





**ముంబై, డిసెంబర్, 6 (సూర్యసేన ప్రతినిధి):** లోన్లు తీసుకున్న వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీపి కబురు చెప్పింది. ఈ మేరకు తాజాగా జరిగిన ద్రవ్య పరపతి సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇవాళ అధికారికంగా ప్రకటించారు.దేశంలోని ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకొని రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లుగా తెలిపారు. ఈ పరిణామంతో ప్రస్తుతం 5.50 శాతంగా ఉన్న రెపో రేటు 5.25 శాతానికి తగ్గనుంది. ప్రస్తుతం 3.35 శాతంగా ఉన్న రివర్స్ రెపో రేటులో ఎలాంటి మార్పు లేదు. అదేవిధంగా క్యాష్ రిజర్వ్ రేషియో యథాతథంగా ఉండగా, ద్రవ్యోల్బణం అంచనా 4.2 శాతం వద్దే కొనసాగనుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో హోమ్ లోన్, కారు లోన్, పర్సనల్ లోన్‌లపై వడ్డీ రేట్లు మరింత తగ్గే అవకాశం ఉంది. కాగా, ఇప్పటికే వరుసగా రెండోసారి రెపో రేటు తగ్గడం విశేషం. ఈ సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. జీడీపీ వృద్ధి అంచనా 2025-26లో 6.5 శాతం నుంచి 6.7 శాతానికి పెంచినట్లు తెలిపారు. ఆర్థిక వృద్ధిని మరింత ఊపందుకోవడానికి, ప్రజలకు చౌకైన రుణాలు అందేలా ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తాజా వడ్డీ రేట్ల తగ్గింపుతో దేశవ్యాప్తంగా బ్యాంకులు తమ లోన్ వడ్డీ రేట్లను త్వరలోనే సవరించనున్నాయి. సామాన్యుడికి ఇది గొప్ప ఊరట కలిగించే నిర్ణయంగా ఆర్థిక నిపుణులు అభివర్ణిస్తున్నారు.

## ఫుడ్ డెలివరీ సేవలను తాత్కాలికంగా నిలిపేసిన ఓలా




**ముంబై, డిసెంబర్, 6 (సూర్యసేన ప్రతినిధి):** ప్రముఖ క్యాబ్ సేవల ప్లాట్‌ఫామ్ ఓలా కన్స్యూమర్ తన ఫుడ్ డెలివరీ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపేసినట్టు తెలుస్తోంది. యాప్‌ను అప్‌డేట్ చేసిన తర్వాత ఓలా ఫుడ్స్ సేవలు ఇకపై అందుబాటులో లేవని కనిపిస్తున్నట్టు మనీకంట్రోల్ తన కథనంలో పేర్కొంది. యాప్ పాత వెర్షన్‌లో సైతం ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్‌డీసీ) ద్వారా పనిచేసే క్లౌడ్ కిచెన్ వ్యాపార ఆర్డర్లను కూడా తీసుకోవడంలేదు. అయితే, రైడ్-హెయిలింగ్ యాప్ ఓలా ఫుడ్స్‌ను పునఃప్రారంభిస్తుందా లేదా వ్యాపారాన్ని పూర్తిగా వదిలివేస్తుందా అనేది స్పష్టంగా తెలియదు. గడిచిన రెండేళ్ల కాలంలో ఓలా క్యాబ్ సేవలు, ఈ-స్కూటర్ల తయారీ మినహా వివిధ వ్యాపారాలను ప్రారంభించి, తర్వాత మూసేసింది. ముఖ్యంగా యూజ్‌డ్ కార్ల విభాగం ఓలా కార్స్, ఓలా డ్యాష్, క్విక్ కామర్స్ విభాగంలోనూ పలీట్ ప్రాజెక్టుల రూపంలో కొంతకాలం నిర్వహించింది. ఫుడ్ డెలివరీ విభాగంలో ఓలా చేసిన మొదటి ప్రయత్నం ఇది మాత్రమే కాదు. భవిష్ అగర్వాల్ నేతృత్వంలోని ఈ సంస్థ మొదట 2015లో ఈ వ్యాపారంలోకి అడుగుపెట్టింది. 2019లో, ఇది ఓలా ఫుడ్స్‌ను క్లౌడ్-కిచెన్‌గా ఇన్-హౌస్ బ్రాండ్‌లతో, ఓలా లాజిస్టిక్స్ నెట్‌వర్క్ ద్వారా డెలివరీలు చేసింది. ఆ తర్వాత 2023లోనూ కంపెనీ ప్రభుత్వ ఓఎన్‌డీసీలో చేరి తన క్యాబ్ సేవల యాప్ ద్వారానే ఫుడ్ డెలివరీ సేవలను అందించింది. 2024 డిసెంబర్ నాటికి 100 నగరాలకు ఫుడ్ డెలివరీ సేవలను విస్తరించింది. అయితే, పరిమిత ఆర్డర్‌ల కారణంగా ఓలా ఈ సేవలను నిలిపివేసింది.

## మళ్లీ రిలయన్స్ గ్రూప్ ఆస్తుల అటాచ్...



**ముంబై, డిసెంబర్, 6 (సూర్యసేన ప్రతినిధి):** రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముమ్మర దర్యాప్తు నిర్వహిస్తోంది. దీనిలోభాగంగా మరో రూ.1,120 కోట్ల ఆస్తుల్ని అటాచ్ చేసినట్లు తాజాగా అధికారులు వెల్లడించారు. దాంతో ఈడీ ఇప్పటివరకు ఆయనకు చెందిన రూ.10వేల కోట్లకు పైగా ఆస్తులను అటాచ్ చేసినట్లయింది. ముంబయిలోని బల్లార్డ్ ఎస్టేట్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బ్యాంక్ బ్యాలెన్స్ వంటివి అటాచ్ చేసిన వాటిలో ఉన్నాయి. గతంలో ముంబయిలోని పాలీహిల్ ప్రాంతంలోని అనిల్ అంబానీ నివాసం, దిల్లీలోని రిలయన్స్ సెంటర్‌కు చెందిన కొంత భూమిని ఈడీ అటాచ్ చేసింది. వీటితో పాటు దిల్లీ, నోయిడా, ఘజియాబాద్, ముంబయి, పుణె, ఠాణె, హైదరాబాద్, చెన్నై, తూర్పుగోదావరిలో అనిల్ అంబానీ కంపెనీలకు చెందిన పలు నివాస, వాణిజ్య ఆస్తులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. అనిల్ గ్రూప్ కంపెనీలు కోట్ల రూపాయల బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో సీబీఐ దర్యాప్తు చేపట్టింది. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దీనిపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది.


దాంతో ఈడీ ఇప్పటివరకు ఆయనకు చెందిన రూ.10వేల కోట్లకు పైగా ఆస్తులను అటాచ్ చేసినట్లయింది. ముంబయిలోని బల్లార్డ్ ఎస్టేట్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బ్యాంక్ బ్యాలెన్స్ వంటివి అటాచ్ చేసిన వాటిలో ఉన్నాయి. గతంలో ముంబయిలోని పాలీహిల్ ప్రాంతంలోని అనిల్ అంబానీ నివాసం, దిల్లీలోని రిలయన్స్ సెంటర్‌కు చెందిన కొంత భూమిని ఈడీ అటాచ్ చేసింది. రిలయన్స్ ఇన్‌ఫ్రా సహా అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17 వేల కోట్లకు పైగా నిధులను అక్రమంగా తరలించినట్లు ఆరోపణలున్నాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది జులైలో రిలయన్స్ గ్రూప్‌లోని 50 కంపెనీలకు చెందిన 35 ప్రాంతాల్లో, 25 మంది వ్యక్తులపై ఈడీ సోదాలు నిర్వహించింది. ఆగస్టులో అనిల్ అంబానీ సహా కంపెనీకి చెందిన పలువురు ఎగ్జిక్యూటివ్ అధికారులను విచారించిన సంగతి తెలిసిందే.

## రూపాయి పతనంతో ఫ్రిడ్జ్‌లు, ఏసీల ధరలను పెంచే యోచనలో కంపెనీలు



**ముంబై, డిసెంబర్, 6 (సూర్యసేన ప్రతినిధి):** గత కొన్ని ట్రేడింగ్ సెషన్లలో భారత కరెన్సీ రూపాయి విలువ రికార్డు స్థాయికి పతనమైంది. దీంతో అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి రూ.90 దాటింది. ఈ క్రమంలో క్షీణిస్తున్న రూపాయి విలువ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఎయిర్ కండిషనర్ల నుంచి టెలివిజన్ ప్యానెల్‌ల వరకు ఉత్పత్తుల ధరలను 10 శాతం వరకు పెంచాలని కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ సంస్థలు భావిస్తున్నాయి. రూపాయి విలువ తగ్గడంతో పాటు, కంపెనీలు మెమరీ చిప్‌లకు సంబంధించి ముడిసరుకు ఖర్చులు, పెరుగుతున్న రాగి, ప్లాస్టిక్, ఇతర ముడిసరుకుల ఖర్చులను కూడా పరిశీలిస్తున్నాయి. దీనివల్ల పూర్తిగా తయారీలో ఖర్చులు ఎక్కువగా మారుతున్నాయని కంపెనీ చెబుతున్నాయి. ఫలితంగా స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండిషనర్లు, ఇతర పెద్ద గృహోపకరణాల కంపెనీలు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉన్నాయి. వివిధ బ్రాండ్‌ల కింద టీవీలను సరఫరా చేసే తయారీ కంపెనీ ఇప్పటికే 7-10 శాతం మేర ధరలను పెంచుతున్నట్టు ప్రకటించగా, ప్రముఖ గృహోపకరణాల తయారీ కంపెనీ తన రిఫ్రిజిరేటర్లు, ఏసీల ధరలను 5-7 శాతం పెంచాలని చూస్తోంది. ఈ పెంపు ప్రభావాన్ని ప్రజలు రాబోయే వారాల్లో లేదా 2026 ప్రారంభంలో చూడవచ్చని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.

## లక్మే సహ వ్యవస్థాపకురాలు సిమోన్ టాటా కన్నుమూత




**ముంబై, డిసెంబర్, 6 (సూర్యసేన ప్రతినిధి):** ఇండియన్ కాస్మొటిక్స్, రిటైల్ రంగంలో ప్రముఖ వ్యక్తి, లక్మే సహ-వ్యవస్థాపకురాలు సిమోన్ టాటా (95) గురువారం తెల్లవారుజామున ముంబైలో వయసు మీద పడటంతో కన్నుమూశారు.ప్రముఖ వ్యాపారవేత్త, ప్రస్తుత టాటా ట్రస్ట్స్ చైర్మన్ నోయల్ టాటా కు తల్లి కాగా, దివంగత రతన్ టాటాకు ఆమె సవతి తల్లి.

1930లో స్విట్జర్లాండ్‌లో సిమోన్ జెజీభాయ్‌గా జన్మించిన ఆమె 1955లో టాటా కుటుంబ సభ్యుడు నావల్ హెచ్.టాటాను వివాహం చేసుకుని భారత్‌లోనే స్థిరపడ్డారు. ఈ ఇద్దరు దంపతులు నోయల్ టాటా, నెవిల్ టాటా అనే ఇద్దరు కుమారులను దత్తత తీసుకున్నారు. కాగా, సిమోన్ టాటా భారతదేశంలోనే మొదటి ప్రీమియం బ్యూటీ ప్రొడక్ట్ బ్రాండ్ లక్మేని 1952లో ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ కోరిక మేరకు సహ-వ్యవస్థాపకురాలిగా వ్యవహరించి.. ఆ బ్రాండ్‌ను దశాబ్దాల పాటు అగ్రపథంలో నడిపించారు. ఆ తర్వాత ట్రెంట్ రిటైల్ కంపెనీకి చైర్‌పర్సన్‌గా కూడా పనిచేశారు. సిమోన్ టాటా మరణం పట్ల టాటా ఫ్యామిలీ, దేశంలోని రిటైల్-బ్యూటీ రంగ వ్యాపారవేత్తలు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు.

సూర్యసేన

ఆదివారం, డిసెంబర్ 7, 2025

## నటనకు అవకాశం ఉన్న పాత్ర చేశా..!



హీరో శ్రీ నందు నటించిన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. ఈనెల 12న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ యామిని భాస్కర్ మీడియాతో ముచ్చటించారు. ''నర్తనశాల' తర్వాత రెండేళ్లు గ్యాప్ వచ్చింది. డైరెక్టర్ వరుణ్ ఫ్రెండ్ ఈ కథ చెప్పాడు. డైవర్స్ తీసుకున్న అమ్మాయి, తనకు ఒక పిల్లాడు కూడా వుంటాడు. ఈ క్యారెక్టర్ చేస్తావా అని అడిగారు. కొత్తగా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ ఇప్పటివరకు నేను చేయలేదు. తర్వాత డైరెక్టర్ వరుణ్‌ని కలిశాను. ఆయన కథ చెప్పిన విధానం నాకు చాలా నచ్చింది. వెరీ స్ట్రాంగ్ ఇండిపెండెంట్ విమెన్ క్యారెక్టర్ చేశాను. పర్ఫార్మెన్స్‌కి చాలా స్కోప్ ఉంది. కచ్చితంగా ఈ సినిమా తర్వాత నాకు మరిన్ని అవకాశాలు వస్తాయనే నమ్మకం ఉంది. ఈ సినిమా టీజర్, ట్రైలర్ బయటకు వచ్చిన తర్వాత అర్జున్ రెడ్డితో పోలికలు ఉన్నాయని చాలా మంది అన్నారు. అయితే పోస్టర్ లుక్కు అలా ఉంటుందేమో కానీ ఈ కథకు అర్జున్ రెడ్డికి సంబంధం లేదు. అర్జున్ రెడ్డి, సిద్ధార్థ ఈ రెండు క్యారెక్టర్స్ టోటల్ డిఫరెంట్. ఇందులో నా క్యారెక్టర్ పేరు శ్రావ్య. ఒక హానికరమైన రిలేషన్ నుంచి బయటకు వచ్చి స్వతహాగా బతకాలను కుంటుంది. ఇదే సమయంలో సిద్ధార్థకి బ్రేక్ అప్ అయి ఉంటుంది. తను అన్ని వదిలేసి ఒక బస్తీలో ఉండడానికి వస్తాడు.

అక్కడ మేము కనెక్ట్ అవుతాము. అప్పుడు ఒక ప్రేమ కథ మొదలవుతుంది. అక్కడి నుంచి చాలా బ్యూటీఫుల్ జర్నీ ఉంటుంది. ఇది ఒక సహజమైన ప్రేమ కథ. అందరూ రిలేట్ అయ్యేలా ఉంటుంది' అని కథానాయిక యామిని భాస్కర్ చెప్పారు.

## అందర్నీ భయపెట్టే 'ఈషా'



వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ 'ఈషా' చిత్రాన్ని ఈనెల 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మించారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్, గ్లింప్స్ విడుదల కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సమర్పకుడు ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, 'దర్శకుడు శ్రీనివాస్ నాకు పదిహేను సంవత్సరాల నుంచి తెలుసు. సినిమా అంటే ఎంతో పాషన్ ఉన్న వ్యక్తి. వాసు, వంశీ నాకు సోదరుల లాంటి వారు. వీళ్ళ జర్నీ చూస్తే నాకు వాళ్లు చిన్న సినిమాలకు ఇస్తున్న ఆశ, సపోర్ట్ ఎంతో గొప్పది. డబ్బుంటే సినిమా చేయవచ్చు.కానీ ఆ సినిమాను థియేటర్ వరకు తీసుకెళ్లాలంటే కేవలం డబ్బుంటే సరిపోదు. మంచి ప్లానింగ్ కావాలి. అది ఇప్పుడు వాసు, వంశీ చేస్తున్నారు' అని అన్నారు.

'మా మీద నమ్మకంతో దామోదర ప్రసాద్ ఈ సినిమాను మా చేతిలో పెట్టారు. 'అందరిని భయపెట్టే సినిమా. చివరి పదిహేను నిమిషాలు సినిమా అందరికి ఎంతో థ్రిల్‌ను కలిగిస్తుంది. చివరి పదిహేను నిమిషాలు అందరి హృదయాలకు హత్తుకుంటుంది. ఇక ఈ సినిమాను హార్ట్ వీక్‌గా ఉన్నవాళ్లు మాత్రం చూడొద్దు' బన్నీవాస్ అన్నారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ, 'ఈ సినిమా చూసిన తరువాత నేను ఆత్మలు ఉన్నాయని నమ్ముతున్నాను' అని చెప్పారు.

# అన్నగారు వచ్చేలా లేరు....



నిర్మాతలకు వచ్చే ఆర్థిక చిక్కులు పెద్ద రిలీజులను ఎంత ఇబ్బంది పెడతాయో అఖండ 2 విషయంలో చూస్తున్నాం. అయితే ఇలాంటి ప్రాబ్లమ్స్ మనకే కాదు పక్క రాష్ట్రాల ప్రొడ్యూసర్లు సైతం ఫేస్ చేస్తున్నారు. కార్తీ హీరోగా రూపొందిన వా వతియార్(తెలుగులో అన్నగారు వస్తారు) డిసెంబర్ 12 విడుదల కావాల్సి ఉంది. ఆ మేరకు అధికారిక ప్రకటన ఇచ్చి ప్రమోషన్లు మొదలుపెట్టారు. కానీ ఈలోగా మదరాసు హై కోర్టు దాన్ని ఆపుతూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అర్జున్ లాల్ సుందర్ దాస్ అనే వ్యక్తి తనకు రావాల్సిన 21 కోట్ల 78 లక్షలకు సంబంధించి కేసు వేయడంతో ఇప్పుడీ చిక్కుముడి వచ్చింది. ఆ సొమ్మును చెల్లిస్తే అన్నగారు వస్తారుకి రూట్ క్లియర్ అవుతుంది. నిర్మాత జ్ఞానవేల్ రాజా కంగువ నుంచే పలు ఇబ్బందులు పడుతున్న వైనం గురించి మీడియాలో చాలా కథనాలు వచ్చాయి. అది డిజాస్టర్ కావడం తీవ్ర ప్రభావం చూపించింది. రెండో భాగం ఆగిపోయింది.


స్వయంగా సూర్య బంధువు కావడంతో ఇప్పటిదాకా ఎలాంటి తీవ్ర పరిణామాలు చోటు చేసుకోలేదు. నిజానికి అన్నగారు వస్తారు చాన్నాళ్లుగా వాయిదా పడుతూ వస్తోంది. ఏదోలా అన్నీ క్లియర్ చేసుకుని డిసెంబర్ కు రెడీ అయ్యారు. తీరా చూస్తే ఇప్పుడీ ట్విస్టు మళ్ళీ ఆగిపోయేలా చేసింది. ఇంకో వారం టైం ఉంది కాబట్టి పరిష్కారం చేస్తారేమో. కృతి శెట్టి హీరోయిన్ గా నటించిన అన్నగారు వస్తారుకి నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించారు. కామెడీ టచ్ ఉన్న పోలీస్ ఆఫీసర్ గా కార్తీ ఇందులో విక్రమార్కుడు తరహా పాత్ర చేశాడు. ప్రోమోలు చూస్తే అదే అనిపిస్తోంది. ఇప్పటికైతే కార్తీ దీని గురించి స్పందించలేదు.

## అవకాశాన్ని ఆంధ్రకింగ్ వాడుకుంటాడా



రివ్యూస్, పబ్లిక్ టాక్ బాగున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయిన ఆంధ్రకింగ్ తాలూకా రెండో వారం నుంచి పికప్ ఆశిస్తున్నామని హీరో రామ్ తో పాటు టీమ్ మొత్తం అదే కాన్ఫిడెన్స్ చూపించడం తెలిసిందే. అయితే అఖండ 2 తాండవం పెద్ద ఎత్తున రిలీజ్ ఉండటంతో రామ్ చెప్పింది జరగదేమో అనుకున్నారందరూ. కానీ అనూహ్యంగా బాలయ్య సినిమా చివరి నిమిషంలో వాయిదా పడటంతో తెలుగు రాష్ట్రాల్లో వందలాది స్క్రీన్లకు అత్యవసరంగా ఫీడింగ్ అవసరమయ్యింది. దీంతో వారం చాలనుంకుని తీసేసిన థియేటర్లలో సైతం ఆంధ్రకింగ్ తాలూకాని కొనసాగించబోతున్నట్టు ట్రేడ్ సమాచారం.సరే ఇదంతా బాగానే ఉంది కానీ ఇప్పటికిప్పుడు ఆంధ్రకింగ్ తాలూకా ఏ మేరకు పికప్ అందుకుంటుందనేది చూడాలి. అఖండ 2 ఉందనే ఉద్దేశంతో ఇతర నిర్మాతలెవరూ తమ రిలీజులు ప్లాన్ చేసుకోలేదు. పోటీలో ఇబ్బంది అవుతుందని భావించి డిసెంబర్ 12కు వెళ్లిపోయారు. సో ఆడియన్స్ కి వేరే ఆప్షన్ లేకుండా పోయింది. మరీ అనూహ్యంగా కాకపోయినా డీసెంట్ గా పుంజుకున్నా ఆంధ్రకింగ్ తాలూకాకు కొత్త వీకెండ్ కలిసి వస్తుంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులను కాస్త కదిలిస్తే మెరుగైన నెంబర్లు చూడొచ్చు. మైత్రి బృందం సరికొత్త ప్రమోషన్ ప్లాన్ లో ఉన్నట్టు అంతర్గతంగా వినిపిస్తోంది. ఒకరకంగా చెప్పాలంటే ఆంధ్రకింగ్ తాలూకాకి ఇది లాస్ట్ ఛాన్స్. మార్పు చూపించకపోతే ఇక చేతులు ఎత్తేసినట్టే. ఎందుకంటే డిసెంబర్ 12 కొత్త సినిమాలున్నాయి. ఒకవేళ సమస్య పరిష్కారం అయితే అఖండ 2నే రావొచ్చు. ఆపై ఓటిటి స్ట్రీమింగ్ దగ్గర ఉంటుంది కాబట్టి ఇంకెలాంటి అవకాశాలు ఉండవు.

## సాయిపల్లవి నిర్ణయాలు అందుకే ఆలస్యం




గ్లామర్ షో చేయకుండా నటననే నమ్ముకుని హీరోయిన్ గా నెగ్గుకురావడం చాలా కష్టం. రెగ్యులర్ పాత్రలకు దూరంగా ఉంటానంటే కెరీర్ ముందుకు వెళ్ళదు. కానీ ఈ థియరీ తప్పని రుజువు చేసిన నాయికగా సాయిపల్లవి స్థానం ఎప్పుడూ ప్రత్యేకంగా ఉంటుంది. రామాయణలో సీతగా నటించిన తర్వాత తను కొత్తగా కమిట్ అయిన ప్రాజెక్టులు లేవు. రజనీకాంత్ హీరోగా కమల్ హాసన్ నిర్మించబోయే సినిమాలో తనను అడిగారట కానీ ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదని చెన్నై టాక్.

## దర్శకుడు, హీరోతో కేథరిన్ మాస్ స్టెప్పులు

ఇళయ దళపతి విజయ్ కొడుకు జాసన్ విజయ్ దర్శకత్వం వహిస్తున్న తొలి సినిమా 'సిగ్మా'. సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్న చిత్రానికి భారీ హైప్ నెలకొంది.

ఈ మూవీ చిత్రీకరణ ఆల్మోస్ట్ పూర్తి కాగా ఓ పాట మాత్రం బ్యాలెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ పాట షూటింగ్ మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. కాగా ఈ డ్యాన్స్ నంబర్‌లో కేథరిన్ ట్రెసా స్పెషల్ పర్ఫార్మెన్స్ చేస్తుందని ఇండస్ట్రీ టాక్. జాసన్ సంజయ్ కూడా ఈ పాటలో కనిపించబోతున్నాడని.. సాంగ్ సినిమాకు చాలా ప్లస్ అవుతుందని టాక్.



## అందమైన అనుబంధానికి ప్రతీక..



హీరో నాగ శౌర్య నటిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. నూతన దర్శకుడు రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహించారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్ పై శ్రీనివాస రావు చింతలపూడి నిర్మించారు. గురువారం మేకర్స్ సినిమాలోని 'పొమ్మంటే..' అనే ఎమోషనల్ పాటను విడుదల చేశారు. హారిస్ జయరాజ్ స్వరపరిచిన ఈ పాట మెలోడీ, ఎమోషన్‌తో ఆకట్టుకుంది.

విడిపోవడం వల్ల కలిగే బాధను, తోబుట్టువుల అనుబంధాన్ని అందంగా ప్రజెంట్ చేసింది. రచయిత చంద్రబోస్ మనసుకి హత్తుకునే సాహిత్యం రాశారు. గాయకులు విజయ్ యేసు దాస్, శక్తిశ్రీ గోపాలన్ తమ వోకల్స్‌తో మరింత హార్ట్ టచ్చింగ్‌గా మలిచారు. ఈ పాట చాలా కాలం పాటు నిలిచిపోతుంది. విజువల్‌గా ఈ పాటలో నాగ శౌర్య, శ్రీదేవి విజయ్ కుమార్ మిస్ అండర్ స్టాండింగ్ ద్వారా విడిపోయిన బ్రదర్, సిస్టర్స్‌గా కనిపించారు. ఇది తోబుట్టువుల ప్రేమకు మనసుని కదిలించే సాంగ్ అని చిత్రయూనిట్ తెలిపింది.

E-PAPER

visit us @ http://e-paper.sooryasena.com



www.sooryasena.com

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com